# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 13 సంచిక: 274 | వరంగల్, 11-4-2026 ,శనివారం | పేజీలు: 8 | వెల: 1.00



## ఆర్టీసీ ఉద్యోగులకు తీపికబురు

– హైదరాబాద్ : ఆర్టీసీ ఉద్యోగులకు డీఏను 2.1 శాతం పెంచుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. దీంతో డీఏ 50.7 శాతం నుంచి 52.8 శాతానికి పెరగనుంది. ఈ పెంపు ఈ ఏడాది జనవరి 1 నుంచి అమల్లోకి రానుంది.

### ధనిక రాష్ట్రాన్ని అప్పగిస్తే..

## రూ.8 లక్షల కోట్ల అప్పు ఎందుకు?: జూపల్లి

హైదరాబాద్: గత ప్రభుత్వ నాయకులకు సరైన ఆలోచన, అవగాహన లేక రాష్ట్రానికి తీవ్ర నష్టం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. నీళ్లు లేని చోట మాత్రం పదేళ్లలో అనేక ప్రాజెక్టులు కట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి ధనిక రాష్ట్రం అప్పగిస్తే, రూ.8 లక్షల కోట్లు ఎందుకు అప్పు చేశారని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు కాలువలకు ఇంకా అనుమతే రాలేదన్న జూపల్లి.. పాలమూరు ప్రాజెక్టుపై రాజకీయాలు చేస్తోంది మీరా? మేమా? అని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టును 80శాతం పూర్తి చేశామని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.




## అలా వ్యాజ్యాలు వేసే కంటే.. మీ వృత్తిపై శ్రద్ధ పెట్టండి: సుప్రీం కోర్టు

దేశంలోని పలు అంశాలపై 25 ప్రజా ప్రయోజన వ్యాజ్యాల దాఖలు చేసిన ఓ న్యాయవాదిపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. కోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేయడం కంటే తొలుత సంబంధిత అధికారులను సంప్రదించాలని సర్వోన్నత న్యాయస్థానం( పిటిషనర్‌కు సలహా ఇచ్చింది.




"మీరు మీ వృత్తిపై శ్రద్ధ పెట్టండి. కోర్టులో పిల్ దాఖలు చేయడానికంటే ముందే సంబంధిత అధికారులను సంప్రదించండి. పిల్(గ్రా×గా) వేయదలచుకున్న పిటిషనర్‌కు అవి ఎలా పరిష్కారించాలో అంచనా వేయగలిగే శక్తి కూడా ఉండాలి. ఒకవేళ సమస్య పరిష్కారం కాకపోతే అప్పుడు కోర్టును ఆశ్రయించాలి" అని పిటిషనర్ సచిన్ గుప్తాకు ధర్మాసనం సూచించింది. విచారణ చేయాల్సి ఉన్న వ్యాజ్యాలను ఉపసంహరించుకొనేందుకు పిటిషనర్‌కు అనుమతినిచ్చింది.

స్నానానికి వాడే సబ్బులో బ్యాక్టీరియాను మాత్రమే చంపే రసాయనాలు వాడాలని, శరీరానికి హాని కలిగించేవి వాడొద్దంటూ ఆదేశాలు జారీచేయాలని కోరడంతో పాటు పలు అంశాలపై సచిన్ గుప్తా వేర్వేరుగా వ్యాజ్యాలు దాఖలు చేశారు. వీటి విచారణ నేపథ్యంలో సీజేఐ( జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ "ఇవన్నీ మీరు అర్ధరాత్రి నిద్రలో లేచి రాశారా?" అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పిటిషనర్ దాఖలు చేసిన మరో ఐదు అనవసర పిల్స్‌ని సైతం కొట్టి వేశారు. నిజంగా ప్రజలకు ఉపయోగపడే అంశాలపై వ్యాజ్యాలు వేసినప్పుడు వాటి పరిష్కారానికి సుప్రీంకోర్టు ముందు ఉంటుందని ఈ సందర్భంగా సీజేఐ పేర్కొన్నారు.

## మహిళలకు రూ.3వేలు, ఆరు నెలల్లో యూసీసీ అమలు: బెంగాల్‌లో భాజపా మ్యానిఫెస్టో

: పశ్చిమబెంగాల్ ( అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాజపా తన మ్యానిఫెస్టోను విడుదల చేసింది. 'సంకల్ప్ పత్ర' పేరుతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శుక్రవారం దీన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై అమిత్‌షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ ప్రభుత్వ 15 ఏళ్ల పాలన పశ్చిమబెంగాల్‌కు ఒక పీడకల అని అభివర్ణించారు.



రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం భయంతో జీవిస్తున్నారని.. వారు మార్పు కోరుకుంటున్నారని అమిత్‌షా అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక బెంగాల్‌లోని అన్నివర్గాలను నిరాశ నుంచి బయటపడేస్తామన్నారు. పంట నష్టాల కారణంగా సతమతమవుతున్న రైతులు, నిరుద్యోగ యువత, భయంతో జీవిస్తున్న మహిళలకు కొత్త దారి చూపిస్తామన్నారు. కాగా.. బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ( ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల ల మ్యానిఫెస్టోలోని ముఖ్యాంశాలు..

గోవుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు

బెంగాల్‌లో చొరబాటుదారులపై జీరో టోలరెన్స్

ఆరు నెలల్లో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) అమలు

ఉద్యోగులకు 7వ వేతన సంఘం అమలు

ఐదేళ్లలో కోటి కొత్త ఉద్యోగాలు

స్వయంఉపాధి అవకాశాలు

నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు

మహిళలకు ప్రతినెలా రూ.3వేలు ఆర్థిక సాయం

మహిళల కోసం ప్రత్యేక పోలీస్ బెటాలియన్లు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు

## ఇంధన భద్రతపై గల్ఫ్ దేశాలతో చర్చలు: విదేశాంగ శాఖ

: లెబనాన్‌లో ఇజ్రాయెల్ కొనసాగిస్తోన్న దాడులపై భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో అనేక మంది ప్రజలు ప్రాణాలు కల్పోవడం బాధాకరమన్నారు. పశ్చిమాసియాలోని పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని.. లెబనాన్‌లోని భారత పౌరుల భద్రతపై ఎప్పటికప్పుడు అక్కడి భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. దేశ ఇంధన భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్ర మంత్రులు గల్ఫ్ దేశాల్లో పర్యటిస్తున్నారని రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఈ మేరకు ఖతార్‌తో




ఒప్పందం చేసుకొనేందుకు చర్చలు కొనసాగుతున్నాయన్నారు.

అదే సమయంలో పొరుగు దేశాల ఇంధన అవసరాలను తీర్చడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రెండు వారాల క్రితం భారత్.. శ్రీలంకకు 38 మెట్రిక్ టన్నుల పెట్రోలియం ఉత్పత్తులు సరఫరా చేసినట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయ సముద్ర జలాల్లో చిక్కుకుపోయిన భారత నావికులను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశంలో ఎల్‌పీజీ, పెట్రోల్ ఇతర ఇంధన నిల్వలకు ఎటువంటి కొరత లేదని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ పేర్కొన్నారు. పెట్రోల్ పంపులలో తగినంత నిల్వలు ఉన్నాయని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా సాధారణంగానే ఉందన్నారు.

### నోట్ల కట్టల వ్యవహారం..

## జస్టిస్ యశ్వంత్ వర్మ రాజీనామా

అలహాబాద్ హైకోర్టు జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మ ( రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపించారు. గతంలో దిల్లీలోని తన నివాసంలో నోట్ల కట్టలు దొరికిన ఘటనలో ఆయనను తొలగించేందుకు అభిశంసన ప్రక్రియకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది.



దిల్లీ హైకోర్టు న్యాయమూర్తి గా ఉన్న సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగింది. ఆ మంటలను ఆర్పేందుకు వచ్చిన అగ్నిమాపక సిబ్బంది కాలిపోయిన నోట్ల కట్టలను గుర్తించారు (ఝుంష్ట్ర =వఝశీజవతీఎ =శీఝ). ఈ ఘటనపై అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా.. అంతర్గత విచారణ కోసం ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులతో ఓ కమిటీని వేశారు. నోట్ల కట్టలు దొరికింది వాస్తవమేనని ఆ కమిటీ తేల్చింది. దీంతో రాజీనామా చేయాల్సిందిగా జస్టిస్ వర్మకు సీజేఐ సూచించగా, అందుకు ఆయన తిరస్కరించారు.

తనపై వచ్చిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. తాను గానీ, తన కుటుంబం గానీ ఎప్పుడూ తమ ఇంటి స్టోర్‌రూమ్‌లో నగదు దాచిపెట్టలేదని చెప్పారు. ఆ గదిలోకి ఎవరైనా వెళ్లడానికి వీలు ఉందన్నారు. అలాగే విచారణ కమిటీ ఇచ్చిన దర్యాప్తు నివేదికను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అయితే అత్యున్నత న్యాయస్థానంలోను ఆయనకు ఊరట దక్కలేదు. సుప్రీం ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఇక, అభిశంసనకు సిఫారసు చేస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీలకు సుప్రీం ప్రధాన న్యాయమూర్తి లేఖలు రాశారు. జస్టిస్ వర్మను విధుల నుంచి తొలగించాలని కోరుతూ పార్లమెంటు ఉభయసభల్లో ఎంపీలు అభిశంసన తీర్మానాన్ని చేశారు. ఈ రాజీనామాతో అభిశంసన ప్రక్రియ ముగిసిపోతుందని లోక్‌సభ సెక్రటేరియట్ వర్గాలు మీడియాకు వెల్లడించాయి.

భారత శక్తి

# పొంచి ఉన్న కరువు పరిస్థితులు...

గత ఏడాది రికార్డు స్థాయిలో వర్షాలు కురిసాయి. పంటలు సమృద్ధిగా పండాయి. కానీ ఈ ఏడాది అలా పరిస్థితి ఉండదని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ప్రధానంగా పసిఫిక్ మహాసముద్రంలో వేగంగా మారుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా.. 2026 లో అత్యంత బలమైన ఎల్ నినో పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని అంతర్జాతీయ వాతావరణ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఈ ఏడాది వర్షాలు కురిసే అవకాశం కనిపించడం లేదని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఈ వర్షాకాలం దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది రైతులకు అత్యంత కష్టతరంగా మారబోతోందన్న హెచ్చరికలు వస్తున్నాయి. అయితే ముందుగానే ఈ హెచ్చరికలు వచ్చాయి. కానీ ఎల్ నినో ప్రభావం ఈ స్థాయిలో ఉండబోతుంది అని తెలుస్తుండడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది.కొన్ని ప్రాథమిక విశ్లేషణల ప్రకారం ఈ ఏడాది ఇబ్బందికర పరిస్థితులు తప్పవని అర్థమవుతోంది. ఈ శతాబ్దంలోనే అత్యంత తీవ్రమైన ఉష్ణ మండల వాతావరణం నవోదయ్యే ప్రమాదం ఉంది. రుతుపవనాల గమనాన్ని అస్తవ్యస్తం చేసి.. వర్షాలు పడకుండా చేస్తోందని తెలుస్తోంది. వ్యవసాయ రంగం దారుణంగా దెబ్బతినే అవకాశం ఉంది. ఎల్ నినో ప్రభావం ఉన్న ప్రతిసారి మన దేశంలో వర్షపాతం గణనీయంగా తగ్గుముఖం పట్టింది. అటువంటిది ఈ ఏడాది సూపర్ ఎల్ నినో ఉంటుందని తెలియడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది. సుదీర్ఘమైన కరువు కాటకాలకు దారి తీయవచ్చు అని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా భారతదేశంలో రైతులకు ప్రయోజనం చేకూర్చే నైరుతి రుతుపవనాలను ఎల్ నినో నాశనం చేస్తుందని చెబుతున్నారు. వర్షాలు సరిగ్గా పడక తీవ్ర దుర్భిక్షం ఏర్పడుతుందని.. సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గి.. భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందని.. రైతాంగం తీవ్ర పెట్టుబడి నష్టాలను చవిచూడాల్సి ఉంటుందని హెచ్చరికలు వస్తుండడం ఆందోళన కలిగిస్తోంది.మెరికా, ఇరాన్ దేశాల మధ్య నిన్నటిదాకా భీకరమైన యుద్ధం జరిగింది. కాల్పుల విరమణ ఒప్పందం ద్వారా ఆ యుద్ధం తాత్కాలికంగా వాయిదా పడింది. యుద్ధం వల్ల జరిగే దాడులు విపరీతమైన కాలుష్యానికి కారణమవుతుంటాయి. కాలుష్యం వల్ల వాతావరణంలో అనేక రకాలుగా మార్పులు చోటుచేసుకుంటాయి. వాటి వల్ల కరువు కాటకాలు ఏర్పడుతుంటాయి. రెండవ ప్రపంచ యుద్ధాన్ని తీసుకుంటే.. నాడు అమెరికా వేసిన న్యూక్లియర్ బాంబు వల్ల జపాన్ తీవ్రంగా నష్టపోయింది. ఆ బాంబు వేసిన ప్రాంతంలో ఇప్పటికీ పచ్చ గడ్డి కూడా మొలవడం లేదు. దీనిని బట్టి యుద్ధం లాంటి వైపరీత్యాలు చోటు చేసుకున్నప్పుడు ప్రకృతి ఎంత ప్రభావితమవుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇక యుద్ధం తాత్కాలికంగా ముగిసింది అనుకుంటే.. మరో ఉపద్రవం ప్రపంచాన్ని ఇబ్బంది పెడుతోంది. ఈసారి ప్రపంచాన్ని ఆ విధంగా కలవరపెడుతున్న అంశం యుద్ధం కాదు.. మరొకటి కాదు.. అది కరువు.ఈ కరువు ఏర్పడేందుకు ప్రధాన కారణం పసిఫిక్ మహాసముద్రం. కొంతకాలంగా పసిఫిక్ మహాసముద్రం వేడెక్కుతోంది. దీనివల్ల ఎల్ నినో ఏర్పడుతోంది. ఎల్ నినో అనేది పసిఫిక్ సముద్రంలో సాధారణంగా ఏర్పడేదే. అయితే ఈసారి ఏర్పడుతున్న ఎల్ నినో అత్యంత ప్రమాదకరమైనది. దీనివల్ల 2027 వరకు ప్రపంచ వ్యాప్తంగా ఎండలు మండిపోతాయట. చివరికి ధ్రువ ప్రాంతాలలో కూడా ఉష్ణోగ్రతలు పెరుగుతాయట. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశమైన భారత్ లో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు కురిసే అవకాశం లేదట. దీనివల్ల సాగురంగం పూర్తిగా దెబ్బతింటుందట. మనదేశంలో కరువు పరిస్థితి ఉంటే.. దక్షిణ అమెరికాలో భారీగా వరదలు వస్తాయట. విస్తారమైన వర్షాలు కురిసి ప్రాంతాలకు ప్రాంతాలు మీట మునిగిపోతాయట. సముద్ర తీర ప్రాంతం మరింత ముందుకు దూసుకు వస్తుందట.. తీర ప్రాంతాలు కోతకు గురి అవుతాయట.మనదేశంలో కరువు అనుకుంటే.. ఆసియా మొత్తం కూడా కరువు వచ్చే అవకాశం ఉంటుందట. వాతావరణ మొత్తం అల్లకల్లోలంగా ఉంటుందట. అందువల్లే ఇప్పటినుంచే ఆయా ప్రభుత్వాలు సిద్ధంగా ఉండాలని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే కరువు వల్ల చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఆహార ధాన్యాలకు.. ఇతర తిండి గింజలకు తీవ్రమైన కొరత ఏర్పడుతుంది. ఆ సమయంలో మరణాలు కూడా చోటుచేసుకుంటాయి. ఇవన్నీ జరగకూడదు అనుకుంటే ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఎల్ నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలో సర్వసాధారణంగా ఏర్పడేదే. అయితే ఈసారి అత్యంత తీవ్రమైన ఎల్ నినో ఏర్పడడం వల్ల కరువు కాటకాలు అధికంగా వస్తాయట.ఒక్క వర్షాభావ పరిస్థితులే కాదు.. దేశవ్యాప్తంగా భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని కూడా హెచ్చరికలు వస్తున్నాయి. అసాధారణ రీతిలో పెరుగుతాయని సంకేతాలు వస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. వ్యవసాయరంగం పూర్తిగా దెబ్బతింటే ఆ ప్రభావం దేశం పై పడుతుంది. అందుకే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఒకసారి మన దేశ చరిత్రను గమనిస్తే.. ఎక్కువ శాతం కరువులు ఎల్ నినో సమయంలో సంభవించినవే. 2009లో అత్యంత తీవ్రమైన ఎల్ నినో కారణంగా దేశంలో అంతకుముందు 30 ఏళ్లలో లేనంతగా.. 22 శాతం వర్షపాతం తగ్గింది. దీనికి కారణంగా దేశవ్యాప్త కరువుకు దారితీసింది. 2014 నుంచి 2016 మధ్య ఎల్ నినో ప్రభావంతో వరుసగా రెండు సంవత్సరాలు వర్షాలు తగ్గి వ్యవసాయరంగం తీవ్రంగా నష్టపోయింది. 2023 లో కూడా ఎల్ నినో ప్రభావంతో ఆగస్టు నెలలో వందేళ్లలో ఎన్నడూ లేనంత తక్కువ వర్షపాతం నమోదయింది.. అయితే ఈ ఏడాది సూపర్ ఎల్ నినో ఉంటుందని తెలియడంతో తీవ్ర దుర్భిక్షం తప్పదన్న హెచ్చరికలు వస్తున్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో..

=====================చీచీ

# మీ పనే ప్రోగ్రెస్ రిపోర్టు...

విజయవాడ. ఏప్రిల్ 10,

పని తీరే ప్రోగ్రెస్ రిపోర్ట్. రెస్పాన్సిబుల్‌గా పనిచేయండి. జనాల్లోనే ఉండండి. అంటూ మంత్రులు, ఎమ్మెల్యేలకు పదే పదే సూచిస్తున్న సీఎం చంద్రబాబు..లేటెస్ట్‌గా మరో మంత్రి తీరుపై సీఎం చంద్రబాబు, లోకేష్ సీరియస్ అయినట్లు వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వంపై ప్రజల్లో పాజిటివ్ ఒపీనియన్ ఉన్నప్పటికీ..అక్కడక్కడ మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై మాత్రం పబ్లిక్‌లో నెగెటివిటీ ఉందట. అందుకే మొదటి నుంచి అలర్ట్ అవుతూ వస్తున్నారు సీఎం చంద్రబాబు. ఎమ్మెల్యేలు, మంత్రులతో మీటింగ్ జరిగితే చాలు..కనీసం ఒకరు ఇద్దరు మంత్రులు, ఎమ్మెల్యేల తీరును వివరిస్తూ..మిగతా వారికి వార్నింగ్‌లు పంపిస్తున్నారు. పద్దతి, పనితీరు మారితేనే వచ్చే ఎన్నికల్లో సీటు లేకపోతే..సీన్ కట్ అంటూ ఓపెన్‌గానే చెప్పేస్తున్నారు. అయినా కొందరు మంత్రులు బిహేవియర్‌లో ఏ మాత్రం మార్పు రావడం లేదట. ఈ క్రమంలోనే ఈసారి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వంతు వచ్చిందని అంటున్నారు.మంత్రుల కంటే వారి పర్సనల్ సెక్రటరీ, కుటుంబసభ్యుల జోక్యం విపరీతంగా పెరుగుతోందని సీఎం అసహనం వ్యక్తం చేశారట. వ్యవహారం తన దృష్టికి రావడంతో విజయనగరం జిల్లా నుంచి మంత్రిగా ఉన్న కొండపల్లి శ్రీనివాస్‌ను గట్టిగా మందలించారని అంటున్నారు. ఆయన ఫస్ట్ టైమ్ మినిస్టర్‌గా ఉండగా..ప్రభుత్వ అధికార కార్యక్రమాల్లో మంత్రి శ్రీనివాస్ తండ్రి జోక్యం విపరీతంగా పెరిగిందట. అధికార కార్యక్రమాల్లో మంత్రి తండ్రి జోక్యంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారట. కుటుంబసభ్యుల ప్రమేయం తగ్గించమని ఎన్నిసార్లు చెప్పినా వినట్లేదని అసంతృప్తి వ్యక్తం చేశారట. మీ తండ్రిని పాలిటిక్స్‌కు దూరంగా పెట్టాలని మంత్రి కొండపల్లికి సూచించారట సీఎం. అయితే ఆరు నెలలుగా ఏ వ్యవహారంలోనూ తన తండ్రి జోక్యం చేసుకోవడం లేదని చెప్పే ప్రయత్నం చేశారట మంత్రి కొండపల్లి. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే మంత్రిని చేశానని, అందరిని కలుపుకొని ముందుకెళ్తూ..పని తీరు మార్చుకోవాలని మందలించారట సీఎం.అటు పలువురు ఎమ్మెల్యేలపై టీడీజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారట. పార్టీ నేతలతో సమీక్ష నిర్వహించిన లోకేశ్.. నియోజకవర్గాల్లో క్యాడర్‌తో మీటింగ్‌లు, గ్రీవెన్స్‌లు ఏర్పాటు చేయని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారట. కడప జిల్లాకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేల తీరుపై లోకేశ్ అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులురెడ్డిపై లోకేశ్ సీరియస్ అయినట్లు చెబుతున్నారు. వీరితో పాటు వరుసగా నాలుగు వారాల పాటు గ్రీవెన్స్ సమావేశాలు నిర్వహించని పార్టీ నేతలను లోకేశ్ మందలించారట.గ్రీవెన్స్‌లు ఎందుకు పెట్టలేదో కారణాలను తెలుసుకోవాలని, వివరణ తీసుకోవాలని పార్టీ కార్యాలయ సిబ్బందిని ఆదేశించారట. ఎమ్మెల్యేలు కాకుండా ఇలా నాలుగు వారాలుగా క్యాడర్ సమావేశాలు నిర్వహించని వారిలో పులివెందుల ఇన్‌చార్జ్ బీటెక్ రవి, కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి కూడా ఉన్నారట. అలాగే నాలుగు వారాల నుంచి గ్రీవెన్స్ నిర్వహించని వారిలో ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ కూడా ఉన్నారని..ఇకపై పార్టీ ఆదేశాలను ఉల్లంఘిస్తే ఊరుకోబోనని లోకేశ్ హెచ్చరించినట్లు ఇన్‌సైడ్ టాక్. ఏదైనా అటు మంత్రి..ఇటు ఎమ్మెల్యేల తీరుపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ రెస్పాండ్ అవడం అయితే మరోసారి హాట్ టాపిక్‌గా మారింది.

# రాజధాని రగడ..ఆగేదెలా

గుంటూరు, ఏప్రిల్ 10

అమరావతికి ముందు ఓకే అన్నారు. ఆ తర్వాత మూడు రాజధానుల స్లోగన్ అందుకున్నారు. అది వర్కౌట్ కాలేదు. అంతటితో ఇష్యూ క్లోజ్ అయిందనుకుంటే.. మావిగన్ అంటూ కొత్త స్లోగన్ అందుకున్నారు వైసీపీ అధినేత జగన్. ఉత్తరాంధ్ర వైసీపీ నేతల వాదన అయితే ఇంకా డిఫరెంట్. అమరావతి పేరుతో ఒకే దగ్గర అభివృద్ధి చేస్తే ఎలా అని ధర్మాన..అమరావతికి వ్యతిరేకం కాదంటూనే..మావిగన్ ప్రతిపాదనలో తప్పేం లేదంటూ కవర్ డ్రైవ్ స్టార్ట్ చేశారు బొత్స.?=అధినేత నుంచి..పార్టీలో సీనియర్ లీడర్ వరకు ఒక్కొక్కరిది ఒక మాట. ఎవరి మాటల్లో క్లారిటీ లేదు. అంతా కన్‌ఫ్యూజన్. గజిబిజి గందరగోళం. అమరావతికి వ్యతిరేకం కాదంటారు. జగన్ సూచించిన మావిగన్ ప్రతిపాదనలో తప్పేం లేదంటారు. జగనేమో ప్లాన్-ఎ త్రీ క్యాపిటల్స్..ప్లాన్-బి మావిగన్ అంటారు. అమరావతి పేరుతో ఒకేచోట అభివృద్ధి చేస్తే ఎలా అని ప్రశ్నిస్తారు. ఉత్తరాంధ్ర పరిస్థితి ఏంటంటూ నిలదీస్తారు. దీంతో ఒక ప్రధాన రాజకీయ పార్టీగా వైసీపీ..ఏపీ రాజధాని విషయంలో స్పష్టంగా ఉండలేకపోతోందా అన్న చర్చ సాగుతోందివైసీపీలో ఉన్న అన్ని ప్రాంతాల నాయకులు రాజధానిపై ఒకే మాట మీద ఉంటున్నారా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధినాయకుడు జగన్ ఈ నెల 1న ప్రెస్ మీట్ పెట్టి మరీ మావిగాన్ అని ఒక కొత్త ప్రతిపాదన చేశారు. దాని మీద వైసీపీలోనే డిఫరెంట్ ఒపీనియన్స్ ఉన్నాయా అన్న డౌట్స్ వ్యక్తం అవుతున్నాయి. ఉత్తరాంధ్రకు చెందిన సీనియర్ నేతలు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.2014లో వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు..అసెంబ్లీలో ఏపీ రాజధానిగా అమరావతి అని చర్చకు వచ్చినప్పుడు ఫ్యాన్ పార్టీ కూడా రైట్ రైట్ అనేసింది. ఆ తర్వాత 2019లో అధికారంలో వచ్చాక మూడు రాజధానులు అన్న నినాదం ఎత్తుకుంది. ఆ సమయంలో విశాఖలో పరిపాలనా రాజధాని పెడతామని చెప్పుకొచ్చింది. దాంతో ఉత్తరాంధ్ర వైసీపీ నేతల ఆ విషయాన్ని గొప్పగా చెప్పుకునే వారు. వెనకబడిన ఉత్తరాంధ్రకు రాజధానిని తీసుకుని వస్తున్నామని కూడా భారీ ప్రకటనలు ఇస్తుండే వారు. అయితే ఐదేళ్ల వైసీపీ పాలనలో విశాఖ నుంచి కీలక అడుగు పడింది లేదు. పైగా పరిపాలనా రాజధాని అన్నది పబ్లిక్‌కు అర్థమయ్యే నాటికి వైసీపీ ప్రభుత్వం దిగిపోయింది. మూడు రాజధానులు కూడా అటకెక్కాయని లేటెస్ట్‌గా జగన్ ఇచ్చిన మావిగన్ స్టేట్‌మెంట్‌తో తేలిపోయిందంటున్నారు

కూటమి నేతలు.చంద్రబాబు అమరావతి పేరుతో అభివృద్ధి అంతా ఒకే చోట పెడుతున్నారని మాజీమంత్రి ధర్మాన ప్రసాదరావు విమర్శలు చేయడం ఇంకా ఇంట్రెస్టింగ్‌గా మారింది. అలా అయితే ఏపీలో ఇతర ప్రాంతాల అభివృద్ధి ఏం కావాలని ఆయన ప్రశ్నించారు. వెనుకబడిన ప్రాంతాల గురించి పట్టదా అని నిలదీశారు. అయితే జగన్ కూడా గుంటూరు, విజయవాడ మావిగన్ అంటూ క్యాపిటల్‌ను ప్రస్తావించారు. ఈ లెక్కన మావిగన్ ప్రతిపాదన రాజధాని కూడా గుంటూరు, విజయవాడ మధ్య అభివృద్ధి అంతా ఒకే చోట కేంద్రీకృతం కానుంది. దీంతో వైసీపీ నేతలు చెబుతున్న దానికి చేస్తున్న విమర్శలకు మావిగన్ ప్రపోజల్ కూడా టైంపాస్ ముచ్చటే అన్న టాక్ నడుస్తోంది.ఇక బొత్స సత్యనారాయణ లాంటి ఉత్తరాంధ్ర నేతలు అమరావతి రాజధానికి తాము వ్యతిరేకం కాదని అంటున్నారు. సేమ్‌టైమ్ జగన్ మావిగన్ ప్రతిపాదనలో తప్పేంటి అని సమర్థించుకుంటున్నారు. ఇక పక్క



జిల్లాల్లో ఉన్న బొత్స కానీ ధర్మాన కానీ ఏపీ రాజధాని, ఉత్తరాంధ్ర అభివృద్ధిపై వన్ లైన్ ఎజెండాతో ఉన్నారా అన్న చర్చ కూడా వస్తోంది.

అమరావతికి బొత్స ఓకే అంటుంటే ధర్మాన వేరేలా మాట్లాడుతున్నారు. అధినాయకత్వం మావిగన్ అంటోంది. ఇలా తలో రకమైన అభిప్రాయం వ్యక్తం చేస్తుండటంతో..వైసీపీ తాను గందరగోళంలో చిక్కుకుని జనాలను కూడా కన్ఫ్యూజ్ చేస్తోందన్న టాక్ వినిపిస్తోంది.వైసీపీ నేతల డిఫరెంట్ టోన్‌కు కూటమి నేతల నుంచి ధీటుగానే ప్రతి విమర్శలు వస్తున్నాయి. విశాఖ రాజధాని ఏమైందో చెప్పాలని వారు కౌంటర్లు వేస్తున్నారు. మావిగన్ ప్రతిపాదన ధర్మానకు నచ్చిందా లేదా కూడా చెప్పాలని కోరుతున్నారు. మరోవైపు ఏపీ రాజధాని విషయంలో వైసీపీ నేతల మధ్య, ప్రాంతాల వారీగా ఆ పార్టీ లీడర్ల మధ్య ఒక ఏకాభిప్రాయం ఉందా లేదా అన్న డౌట్స్‌ను వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ తీరు ఇలాగే ఉంటే రాజధాని ఇష్యూనే గుదిబండగా మారి..రాబోయే రోజుల్లో పొలిటికల్‌గా అతిపెద్ద సవాల్‌గా మారే ప్రమాదం ఉంటుంది.

# 2029 వైసీపీ స్లోగన్స్ రెడీ

విజయవాడ ఏప్రిల్ 10,

ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని అమరావతి అంశం పొలిటికల్ హీట్ పెంచింది. అమరావతికి కేంద్రం చట్టబద్ధత కల్పించిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సరికొత్త ప్రతిపాదనల్ని తెరపైకి తెచ్చారు. మావిగన్ పేరుతో మచిలీపట్నం, విజయవాడ, గుంటూరును కలిపి కారిడార్‌గా ప్రకటిస్తే బావుటుందన్నారు. అమరావతికి కంటే తక్కువ



ఖర్చుతో రాజధానిగా అభివృద్ధి చేయొచ్చన్నారు. అయితే వైఎస్సార్‌సీపీ మావిగన్ పేరుతో కొత్త స్లోగన్‌ను అందుకుంది. రావాలి జగన్, కావాలి మావిగన్ అంటూ ఫ్లెక్సీ?లు వెలిశాయి.

2019 ఎన్నికలు అందరికి గుర్తున్నాయా.. వైఎస్సార్‌సీపీ 151 సీట్లలో ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. అయితే 2019 ఎన్నికల సమయంలో ఒక స్లోగన్ రాష్ట్ర మొత్తం మార్మోగింది.. అదే 'రావాలి జగన్, కావాలి జగన్'. వైఎస్సార్‌సీపీ ఈ నినాదాన్ని ప్రజల్లోకి బాగా తీసుకెళ్లింది. అంతేకాదు 'రావాలి జగన్, కావాలి జగన్' అంటూ ఓ పాటను కూడా విడుదల చేయగా.. ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. 2019 ఎన్నికలకు ఈ స్లోగన్ బాగా కలిసొచ్చింది.. జనాలను ఆకట్టుకుంది. ఇప్పుడు కూడా అదే తరహాలో మరో కొత్త స్లోగన్ తెరపైకి వచ్చింది.. రాష్ట్రంలో ఫ్లెక్సీలు కూడా ఏర్పాటవుతున్నాయి.వైఎస్సార్‌సీపీ.. రావాలి జ'గన్'..కావాలి మావి'గన్' అంటూ కొత్త స్లోగన్‌ను మొదలు పెట్టింది. ఆ పార్టీ నేత కారుమూరు వెంకటరెడ్డి పేరుతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయగా.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'మన మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు.. ఆంధ్రప్రదేశ్ బాగుండాలి అంటే.. త్వరగా అభివృద్ధి చెందాలి అంటే.. మావిగన్ రాజధాని కారిడార్ అవ్వాలి.. అది జగనన్నతోనే సాధ్యం. మన రాజధాని మావిగిన్.. మావిగన్ ఆంధ్రప్రదేశ్‌కు గ్రోత్ ఇంజన్' అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీ చివర్లో.. అంతేకాదు లక్షల కోట్ల అప్పులు తీసుకురాకుండా అతి తక్కువ ఖర్చుతో 60 లక్షల జనాభాతో రెడీమేడ్ రాజధాని మావిగన్ అని రాశారు. కొందరు నెటిజన్లు ఈ ఫ్లెక్సీలను పోస్ట్ చేస్తున్నారు.

ఈ ఫ్లెక్సీల్లో మావిగన్ ప్రాముఖ్యతను వివరించారు. మచిలీపట్నానికి మున్సిపల్ కార్పొరేషన్, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉ ఆస్పత్రి, సముద్రం, పోర్టు, రైల్వేస్టేషన్ వంటి సౌకర్యాలు ఉన్నాయని ప్రస్తావించారు. విజయవాడకు మున్సిపల్ కార్పొరేషన్, ప్రభుత్వ మెడికల్ కాలేజీ, కృష్ణానది, ఎయిర్‌పోర్ట్, రైల్వే జంక్షన్, అతిపెద్ద బస్ స్టేషన్, వ్యాపార వాణిజ్య కేంద్రం ఉన్నాయన్నారు. తాడేపల్లి ఉ మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్, ఎయిమ్స్ ఆస్పత్రి, జాతీయ రహదారులు ఉన్నాయన్నారు. అలాగే గుంటూరులో మున్సిపల్ కార్పొరేషన్, ప్రభుత్వ మెడికల్ కాలేజీ, అతిపెద్ద మార్కెట్ యార్డ్, రైల్వే జంక్షన్, బస్ స్టేషన్, వ్యాపార వాణిజ్య కేంద్రం ఉందన్నారు. 2019లో సక్సెస్ అయిన రావాలి జగన్, కావాలి జగన్ స్లోగన్‌కు లింక్ చేస్తూ ఇప్పుడు రావాలి జ'గన్'..కావాలి మావి'గన్' అంటూ కొత్త నినాదాన్ని తెరపైకి తచ్చారు. మరి 2019లో హిట్ అయిన ఈ నినాదం 2029 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి కలిసొస్తుందా, లేదా అన్నది చూడాలి.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమరావతిపై లక్షల కోట్లు ఖర్చు చేయడం కంటే.. మచిలీపట్నం, విజయవాడ, మచిలీపట్నాన్ని కలిపి మావిగన్ పేరుతో 110 కిలోమీటర్ల కారిడార్‌గా ప్రకటించాలనే కొత్త ప్రతిపాదనను తెరపైకి తీసుకొచ్చారు. అమరావతికి ఖర్చు చేసే నిధుల్లో కేవలం 10శాతం ఖర్చు చేస్తే అద్భుతమైన గ్రోత్ ఉంటుందన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు మావిగన్ ప్రతిపాదనకు మద్దతుగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు

=======================

# చెవిరెడ్డికి జగన్ మధ్య ఏమైంది...

తిరుపతి, ఏప్రిల్ 10,

నెల్లూరు పార్లమెంటు స్థానంలో వైసీపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డికి అవకాశం కల్పించనున్నట్టు తెలుస్తోంది. పార్టీమెంటు నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసే అంశంపై వైసీపీ అధినేత జగన్ పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో తన కుటుంబానికి అత్యంత విధేయుడిగా ఉన్న చెవిరెడ్డికి నెల్లూరు టికెట్ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్టు తెలిసింది. అయితే.. ఈ విషయంలో చెవిరెడ్డి విభేదిస్తున్నారని సమాచారం. తనకు అసెంబ్లీనియోజకవర్గం చాలని ఆయన కోరుతున్నట్టు తెలుస్తోంది. గత ఎన్నికల్లోనే తాను పొరపాటు చేశానని తరచుగా చెవిరెడ్డి చెబుతున్నారు. అప్పట్లో ఒంగోలు నియోజక వర్గం నుంచి ఎంపీగా పోటీ చేశారు. వాస్తవానికిపార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలు ఓటేయాలి. గత ఎన్నికలను గమనిస్తే.. వైసీపీ తరఫున పోటీ చేసిన నలుగురు మాత్రమే విజయం దక్కించుకున్నారు. ఈ నలుగురు స్థానికంగా ఉన్న నాయకులే. పొరుగు జిల్లాల నుంచి వచ్చిన వారికి ప్రజలు తిరుగోమనం బాట పట్టించారు చిత్తూరు జిల్లాకు చెందిన చెవిరెడ్డి ఒంగోలులో పోటీ చేయడంతో ఇదే పరిస్థితి ఏర్పడింది.

ఒంగోలు ప్రజలు స్థానిక నాయకుడు మాగుంట శ్రీనివాసుల రెడ్డికే పెద్దపీట వేశారు. దీంతో చెవిరెడ్డి ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఇక, ఇప్పుడు కూడా ఆయనను నెల్లూరు జిల్లాకు బదిలీ చేయాలని భావిస్తుండడంతో ఆయన అధిష్టానంపై తొలిసారి ఆగ్రహంతో ఉన్నట్టు తెలుస్తోంది. కానీ.. పైకి చెప్పలేక.. పార్టీ అనుచరుల దగ్గర తన అభిప్రాయం వెల్లడిస్తున్నారు. తను సొంత జిల్లాలోనే ఏదో ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నట్టు చెవిరెడ్డి అంటున్నారు. వాస్తవానికి చంద్రగిరి ఇవ్వాలని కోరుతున్నా.. కుమారుడు మోహిత్ కోసం.. దానిని వదులుకున్నారు. ఇక, జిల్లాలోని ఏదో ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు. ఒకవేళ నియోజకవర్గాలకు అవకాశం లేకపోతే.. తను పోటీ నుంచి తప్పుకొంటానని.. కేవలం ఇంచార్జ్‌గా మాత్రమే బాధ్యతలు చేపడతానని అంటున్నారు. ఈ పరిణామాల క్రమంలో ఇప్పుడు ఏం జరుగుతుందన్నది చూడాలి.

=======================

# పాదయాత్రల సాక్షిగా వర్డ్స్ వార్...

కడప, ఏప్రిల్ 10, (

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసి, సంక్షేమ రాజ్యానికి బాటలు వేసిన దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి చేపట్టిన చారిత్రాత్మక 'ప్రజాప్రస్థానం' పాదయాత్రకు నేటితో 23 ఏళ్లు పూర్తయ్యాయి. అయితే, ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన వారసులు, అన్నాచెల్లెళ్లు అయిన వైఎస్ జగన్, వైఎస్ షర్మిల మధ్య సోషల్ మీడియా వేదికగా సాగిన మాటల యుద్ధం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తండ్రి ఆశయాల వారసులం మేమంటే మేమని ఇద్దరూ క్లెయిమ్ చేసుకుంటున్నప్పటికీ, ఒకరిపై ఒకరు చేసుకున్న విమర్శలు శృతిమించాయి.మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ తన తండ్రి పాదయాత్రను గుర్తు చేసుకుంటూ భావోద్వేగపూరితమైన ట్వీట్ చేశారు. ఏప్రిల్ 9, 2003న ఎర్రటి ఎండలో ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి వైఎస్సార్ వేసిన అడుగులు, రాష్ట్ర చరిత్రను తిరగరాశాయని ఆయన కొనియాడారు. "నేనున్నాను" అనే భరోసాతో ప్రజల గుండెల్లో వైఎస్సార్ నిలిచిపోయారని, ఆ పాదయాత్రే ఆయన్ను ముఖ్యమంత్రిని చేసిందని పేర్కొన్నారు.ముఖ్యంగా వైఎస్సార్ హయాంలో జరిగిన ఉచిత విద్యుత్ సంతకం, జలయజ్ఞం, పోలవరం ప్రాజెక్టు వేగం, విద్య, వైద్య రంగాల్లో వచ్చిన విప్లవాత్మక మార్పులను జగన్ గుర్తు చేశారు. తన తండ్రి వేసిన ఆ ముద్రను ఎవరూ చెరిపేయలేరని, అదే స్ఫూర్తితో తన ప్రయాణం కొనసాగుతుందని జగన్ స్పష్టం చేశారు. తండ్రి వారసత్వాన్ని తన సంక్షేమ పాలనతో ముందుకు తీసుకెళు న్నానని ఆయన పరోక్షంగా ఈ ట్వీట్ ద్వారా సందేశాన్ని ఇచ్చారు.జగన్ ట్వీట్‌కు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అత్యంత ఘాటుగా స్పందించారు. వైఎస్సార్ పాదయాత్రను ఒక కాంగ్రెస్ సైనికుడిగా, పీసీసీ అధ్యక్షుడిగా ప్రారంభించారన్న విషయాన్ని ఆమె ప్రధానంగా గుర్తు చేశారు. వైఎస్సార్ పేరును పార్టీలో పెట్టుకుని, ఆయన ఆశయాలకు విరుద్ధంగా జగన్ వ్యవహరిస్తున్నారని నేరుగా విమర్శించారు.లౌకికవాదానికి నిలువుటద్దంలా నిలిచిన వైఎస్సార్ ఎక్కడ? మతోన్మాద బీజేపీకి ఢిల్లీలో తలవంచి, రాష్ట్రంలో మౌనం వహిస్తున్న జగన్ ఎక్కడ? అని ఆమె ప్రశ్నించారు. వక్ఫ్ చట్టం, దళిత క్రైస్తవుల రిజర్వేషన్లు వంటి అంశాల్లో జగన్ వైఖరిని ఆమె తప్పుబట్టారు. జగన్ ఐదేళ్ల పాలనలో దళితులు, మహిళలు, మైనారిటీలపై దాడులు పెరిగాయని, ఇది వైఎస్సార్ ఆత్మ క్షోభించేలా ఉందని ఆరోపించారు. ఫాసిస్టు శక్తులకు, క్యాపిటలిస్టులకు జగన్ దాసోహమయ్యారని షర్మిల విమర్శించారు. వైఎస్సార్ ఆశయాలకు పూర్తి భిన్నంగా ఉంటూ ఆయనకు నివాళులు అర్పించడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. జగన్ ఇప్పుడు చేయాల్సింది పాదయాత్ర కాదని, ఆత్మవిమర్శన యాత్ర అని చురకలు అంటించారు.ఒకప్పుడు అన్న కోసం ఉప ఎన్నికల్లో, పాదయాత్రలో అలుపెరగకుండా శ్రమించిన షర్మిల, నేడు అదే అన్నపై రాజకీయంగా యుద్ధం ప్రకటించడం వైఎస్సార్ అభిమానులను విస్మయానికి గురి చేస్తోంది. వైఎస్సార్ పాదయాత్ర వార్షికోత్సవం సాక్షిగా బయటపడ్డ ఈ విభేదాలు, కేవలం కుటుంబ కలహాలే కాక, సిద్ధాంతపరమైన పోరాటంగా కూడా మారుతున్నాయి. తండ్రి పేరును, పాదయాత్ర సెంటిమెంట్‌ను ఇద్దరూ వాడుకుంటున్నప్పటికీ, ప్రజలు ఎవరి వైపు మొగ్గు చూపుతారనేది ఆసక్తికరంగా మారింది. ఒకవైపు జగన్ తన తండ్రి సంక్షేమ పథకాలే తన ఆయుధాలని అంటుంటే, మరోవైపు వైఎస్సార్ అసలైన రాజకీయ వారసత్వం తనదేనని షర్మిల వాదిస్తున్నారు. మొత్తానికి వైఎస్సార్ పాదయాత్ర జ్ఞాపకం.. అన్నాచెల్లెళ్ల మధ్య ట్వీట్ల యుద్ధానికి వేదికైంది.

# హైదరాబాద్ మించి..అమరావతి

విజయవాడ, ఏప్రిల్ 10,

రాజధాని పై నెలకొన్న సందిగ్ధత వీడింది. అమరావతికి చట్టబద్ధత కల్పించడంతో ఇప్పటివరకు ఏర్పడిన అడ్డంకులన్నీ తొలగిపోయాయి. ఏపీ ఏకైక రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ కేంద్ర న్యాయశాఖ అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేయడంతో దానికి చట్టబద్ధత కల్పిస్తూ కేంద్ర న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే ఇప్పటివరకు ఇన్వెస్టర్లు, పారిశ్రామికవేత్తల్లో ఉన్న అనుమానాలు తొలగిపోయాయి. కేంద్ర ప్రభుత్వం ఏకంగా ఢిల్లీ వెలుపల.. కేంద్ర కార్యాలయాలన్నీ అమరావతిలో ఒకచోట నిర్మించనుంది. తద్వారా కేంద్ర ప్రభుత్వ భరోసా కూడా అమరావతికి దక్కింది. దీంతో అందరి చూపు ఇప్పుడు అమరావతిపై పడింది. పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద ఎత్తున ఇన్వెస్టర్లు ముందుకు వస్తున్నారు. ముఖ్యంగా అమరావతిలో రియల్ ఎస్టేట్ మార్కెట్ ఉవ్వెత్తున ఎగసిపడింది. గెజిట్ విడుదలైన గంటల వ్యవధిలోనే భూముల ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి.వాస్తవానికి 2024 జూన్ లో అధికారంలోకి వచ్చింది కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టింది కూడా. అప్పటినుంచి అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కానీ భూముల ధర విషయానికి వచ్చేసరికి మాత్రం ఆశించిన స్థాయిలో పెరుగుదలలేదు. కానీ చట్టబద్ధత పొందిన తరువాత అమరావతిలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. యాడాది కాలంలో చూస్తే ఒక చదరపు గజం ధర పదివేల నుంచి 50 వేలకు చేరింది. గత ఏడాది నర్త ప్రాంతంలో భూమి ధర గజం 20 నుంచి 25 వేల రూపాయల వరకు ఉండేది. ఇప్పుడు అది 35 వేల నుంచి 40 వేల వరకు పెరిగింది. రాజధాని సమీపంలోని మండలాల్లో కూడా పొలాలకు, స్థలాలకు విపరీతమైన డిమాండ్ పెరుగుతోంది. 50 నుంచి 100% వరకు ధర పెరిగింది. అయితే సామాన్యులకు ఇది ఇబ్బందికర పరిస్థితి.ముమ్మందు అమరావతిలో భూముల ధరలు భారీగా పెరగనున్నాయి. రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ అనరాక్ నివేదిక ప్రకారం అమరావతిలో రియల్ బూమ్ హైదరాబాద్ కంటే రెండింతలు ఉంటుందని ఒక అంచనా. ప్రస్తుతం అమరావతి ప్రాంతంలోనే కాకుండా గుంటూరు, విజయవాడ, మంగళగిరి, తెనాలి, బాపట్ల వరకు ధరలు భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం అమరావతిలో 15 బ్యాంకుల కార్యాలయాల భవనాలతో పాటు ఌఖీఓ, ఎమి యూనివర్సిటీలు విస్తరించే పనిలో పడ్డాయి.

× ఃమీూ క్యాంపస్, చీఒఖీఎ నేషనల్ లా యూనివర్సిటీ వంటి విద్యా సంస్థలు తమ నిర్మాణాలను ప్రారంభించాయి. త్వరలోనే ఆసుపత్రులు, ప్రైవేటు కంపెనీలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించిన భవన నిర్మాణం ఏకకాలంలో జరగనుంది. పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా పెరగనున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ గెజిట్ నోటిఫికేషన్ రావడంతో రాజధాని ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది. అందరిలోనూ ఇదే ఆలోచన వస్తుండడంతో భూముల ధరలకు రెక్కలు వస్తున్నాయి. భూముల విక్రయాలు సైతం పెరిగాయి.

× దేశంలో ఏ రాష్ట్ర రాజధానికి కూడా ఇటువంటి చట్టబద్ధత లేదు. అమరావతిని ప్రత్యేకంగా పరిగణిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ చట్టబద్ధత కల్పించడంతో రియల్ ఎస్టేట్ రంగం శరవేగంగా విస్తరించే ఛాన్స్ కనిపిస్తోంది.

# శ్రీకాకుళం రోడ్ టు తిరుపతి డైరక్ట్ ట్రైన్స్

శ్రీకాకుళం, ఏప్రిల్ 10,




శ్రీకాకుళం ప్రజలకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తీపికబురు చెప్పారు. శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా మొట్ట మొదటి రైలు అందుబాటులోకి రానుంది. రైల్వేశాఖ శ్రీకాకుళం రోడ్ టు తిరుపతి 17439/17440 హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్‌ను మంజూరు చేసింది. ఈనెల 13వ తేదీ నుంచి ఈ రైలు ప్రారంభంకానుంది. శ్రీకాకుళం రోడ్ నుంచి ప్రతి సోమవారం, తిరుపతి నుంచి ప్రతి ఆదివారం అందుబాటులో ఉంటుంది.శ్రీకాకుళం జిల్లావాసుల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది.. తిరుపతికి నేరుగా మొదటి రెగ్యులర్ రైలు సర్వీసుకు గ్రీన్‌సిగ్నల్ వచ్చేసింది. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు చొరవ తీసుకుని శ్రీకాకుళం నుంచి తిరుపతికి రైలు నడపాలని రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ని కోరారు. వెంటనే స్పందించిన రైల్వేమంత్రి ఈ ప్రతిపాదనలపై అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో రెగ్యులర్ రైలును మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈనెల 13 నుంచి శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్ నుంచి తిరుపతికి రైలు నంబర్ 17439/40 హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభంకానుంది. ఈ హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ ప్రతి ఆదివారం సాయంత్రం తిరుపతి నుంచి బయల్దేరుతుంది.. అలాగే ప్రతి సోమవారం శ్రీకాకుళం రోడ్డు నుంచి బయల్దేరుతుంది.శ్రీకాకుళం ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరిందంటూ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. 75 ఏళ్ల జిల్లా చరిత్రలో తొలిసారిగా శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా రెగ్యులర్ రైలు సర్వీస్ ప్రారంభమవుతోందని తెలిపారు. హంసఫర్ ఎక్స్‌ప్రెస్ (17439/17440) ప్రతి ఆదివారం తిరుపతి నుంచి, ప్రతి సోమవారం శ్రీకాకుళం నుంచి అందుబాటులోకి వస్తుందన్నారు. ఏప్రిల్ 13న శ్రీకాకుళం రోడ్ స్టేషన్ నుంచి ఈ రైలును ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ రైలు సర్వీస్‌ను మంజూరు చేసిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో శ్రీకాకుళానికి మరికొన్ని రైలు సర్వీసులు వచ్చేలా కృషి చేస్తానన్నారు.శ్రీకాకుళం జిల్లావాసులు తిరుపతికి, తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లాలంటే భువనేశ్వర్ నుంచి వచ్చే రైళ్లపై ఆధారపడేవారు. విశాఖపట్నం వెళ్లి అక్కడి నుంచి ప్రారంభమయ్యే రైళ్లలో వెళ్లాలంటే రద్దీ ఎక్కువగా ఉంటోంది. అందుకే ఎప్పటి నుంచో శ్రీకాకుళం టు తిరుపతి రైళ్లను నడపాలనే డిమాండ్ ఉంది. మొత్తానికి సిక్కోలు వాసుల కల నెరవేరింది.. ఈ నెల 13 నుంచి రైలు అందుబాటులోకి రానుంది. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుమల శ్రీవారి దర్శనాల కోసం వెళ్లేవారికి ఈ రైలు ఎంతో ఉపయోగంగా ఉంటుందని చెబుతున్నారు. అంతేకాదు ఇటీవల శ్రీకాకుళం జిల్లాలోని పలు రైల్వే స్టేషన్‌లకు కొత్తగా ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగేందుకు హాల్ట్ కల్పించిన సంగతి తెలిసిందే.

=================


# అంతర్మథనంలో మాగుంట

ఒంగోలు ఏప్రిల్ 10,



వచ్చే ఎన్నికల్లో తను కాదు.. తన కుమారుడు బరిలో నిలుస్తాడని ఆర్భాటంగా ప్రకటించిన ఒంగోలు ఎంపీ .. టీడీపీ నేత మాగుంట శ్రీనివాసుల రెడ్డి.. అంతర్మథనంలో పడ్డారని తెలుస్తోంది. పార్టీ వర్గాల సమాచారం మేరకు.. ఆయన తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డికి అవకాశం ఇవ్వాలని అనుకున్నప్పటికీ.. స్థానికం గా ఉన్న పరిస్థితి అనుకూలంగా లేదని అంటున్నారు. మనసులో కోరిక ఉండడం వేరు.. క్షేత్రస్థాయిలో వాస్తవం వేరు. ఈ రెండు అంశాలుకూడా భిన్నంగా ఉంటాయి. ఇప్పుడు మాగుంట ఫ్యామిలీలో కూడా ఇలానే చర్చ సాగుతోంది. వాస్తవానికి గత ఎన్నికల్లోనే రాఘవరెడ్డిని బరిలో నిలపాలని అనుకున్నారు. కానీ, చంద్రబాబు ఈ విషయంలో ఆలోచన చేయాలని సూచించడంతో శ్రీనివాసులు రెడ్డి వెనక్కి తగ్గారు. కానీ.. ఇప్పుడు మరోసారి తన కుమారుడికి అవకాశం ఇప్పించే దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు. దీనిని స్వయంగా ప్రకటించారు కూడా. కానీ.. ఇప్పుడు మాత్రం కొంత ఆలోచనలో పడ్డారని అనుచరులు చెబుతున్నారు. యువకుడిగా రాఘవరెడ్డి వచ్చే ఎన్నికలకు పోటీ చేయడం బాగానే అనిపించినా.. ఒంగోలు ప్రజల నాడి మాత్రం దానికి అనుగుణంగా అయితే కనిపించడం లేదు. ఇటీవల అంతర్గతంగా చేసిన సర్వేలో ఇదే విషయం స్పష్టమైంది. రాఘవరెడ్డికి మాస్‌లో ఇమేజ్ తక్కువగా ఉందని తెలిసింది. పైగా స్థానికంగా కంటే కూడా.. ఆయన ఎక్కువగా బెంగళూరులోనే ఉండడం మరింత ఇబ్బందిగా మారింది. ఇది పార్టీపరంగా ఎలా ఉన్నా.. వ్యక్తిగతంగా రాఘవరెడ్డికి పెద్ద ఇబ్బందిని కలిగిస్తోంది. నిజానికి మాగుంట ఫ్యామిలీకి ప్రజల్లో మంచి పలుకుబడి ఉంది. అయితే.. ఇటీవల కాలంలో మారుతున్న పరిణామాలను గమనిస్తే.. కేవలం ఇంటిపేరు చెప్పుకొన్నంత మాత్రాన గెలుస్తున్న పరిస్థితి లేదు. 2019, 2024 ఎన్నికల్లోనూ ఇది స్పష్ట మైంది. ఇప్పుడు మాగుంట పరిస్థితి కూడా ఇలానే ఉంది. ఆయన కుటుంబా నికి ప్రజల్లో మంచి ఫాలోయింగ్ ఉంది. కానీ.. ఇప్పుడు పరిస్థితి మారింది. యువతలో చైతన్యం వచ్చింది. దీంతో మాస్ ఇమేజ్ కూడా మార్పుకోరుకుంటోంది. నిరంతరం ప్రజల మధ్య ఉండే వారికే అవకాశం ఇవ్వాలని ప్రజలు భావిస్తున్నారు. ఈ క్రమంలో చూసుకుంటే.. మాగుంట రాఘవరెడ్డి వెనుకబడినట్టు తెలుస్తోంది

# జీహెచ్ఎంసి అవినీతికి ముఖ్యమంత్రి బాధ్యుడు: కల్వకుంట్ల కవిత



హైదరాబాద్ ఏప్రిల్ 10,

జీహెచ్ఎంసీలో తీవ్రమైన అవినీతికి ముఖ్యమంత్రి బాధ్యులు. సీఎం తన అనుచరులకు నామినేషన్ పద్ధతిలో టెండర్లు కట్టబెడుతున్నడని జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు.

శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు.

జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏలో పనులన్నీ టెండర్ల ద్వారానే ఇవ్వాలి. టెండర్లు లేకుండా జీహెచ్ఎంసీలో 1,148 కోట్ల పనులు అప్పగించారు. జీహెచ్ఎంసీ లో కాంగ్రెస్ భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతోంది. వెంటనే నామినేషన్ల పద్దతిని రద్దు చేసి కాంట్రాక్ట్ పద్దతిలో టెండర్లు ఇవ్వాలని అమె అన్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించటం ఆపాలి. లేదంటే మీ అవినీతి పై ఈడీకి ఫిర్యాదు చేస్తాం. కాళేశ్వరం మరమ్మత్తులను కమిషన్ల కోసమే చేస్తున్నారు . కాళేశ్వరం ఫెయిల్ అయ్యిందని చెప్పేందుకు ఎనిమిదిన్నర లక్షల ఎకరాలు ఎండబెట్టిన కర్కోటక ప్రభుత్వం ఇది. మహిళ బిల్లుకు 2011 జనాభా లెక్కలు ప్రతిపాదిక అంటే మోసం చేయటమే. బీజేపీ మరోసారి తన బీసీ వ్యతిరేకతను చాటుకుంటోంది . ఎంపీ అర్వింద్ కు తెలివి లేదు. నా గురించి పిచ్చి పిచ్చిగా మాట్లాడితే ఊరుకునేది లేదు. జీహెచ్ఎంసీలో తీవ్రమైన అవినీతి జరుగుతోంది. జీహెచ్ఎంసీ ఏర్పడిన తర్వాత కచ్చితంగా కొన్ని మంచి మార్పులు జరిగాయి. కానీ ఇప్పటికి కూడా చినుకుపడితే ఎక్కడి కార్లు అక్కడే నిలిచి పోయే పరిస్థితి ఉంది. హైదరాబాద్ అభివృద్ధి కోసం అంటూ హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న 35 వేల కోట్ల రూపాయల ఫ్లాట్లను అమ్మారు. కానీ ఆ డబ్బులు మాత్రం హైదరాబాద్ నగర అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడలేదు. హెచ్ఎండీఏ లో ఒక ఆరు డిపార్ట్ మెంట్లు మాత్రమే ప్రధానంగా ఉన్నాయి. వాటిల్లోనే విజిలెన్స్, ప్లానింగ్ డిపార్ట్ మెంట్ ఉంటుంది. ఐతే మనం ఏదైనా టెండర్ ఇవ్వాలంటే గ్రామాల్లో సైతం 5 లక్షలు దాటితే టెండర్ రూపంలో ఇస్తాం.

కానీ హెచ్ఎండీఏ పరిధిలో భారీఎత్తున నామినేషన్ రూపంలో కాంట్రాక్ట్ లు కట్టబెట్టారని అన్నారు.

గత ప్రభుత్వం బీఆర్ఎస్ నాటి నుంచే ఈ పద్ధతి కొనసాగుతోంది. 2017 నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ విధంగా 480 కోట్ల రూపాయలను కాంట్రాక్టర్లకు ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అదే మాదిరిగా 1148 కోట్లు పూర్తిగా నామినేషన్ పద్దతిలో కాంట్రాక్ట్ లు ఇచ్చారు. ఇందులో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది. ఇది తెలంగాణ స్టేట్ ఫైనాన్షియల్ కోడ్ కు పూర్తిగా వ్యతిరేకం నామినేషన్ల పద్దతిలో కాంట్రాక్ట్ లు ఇవ్వవద్దని 2023 లోనే వేసిన కమిటీ స్పష్టం చేసింది. ఆయన సరే ఈ ముఖ్యమంత్రి 1148 కోట్లు నామినేషన్ పద్దతిలో కాంట్రాక్ట్ ఇచ్చాడు. ఇన్ని వందల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయటాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. 50 కోట్లు దాటితే కచ్చితంగా టెండర్ పిలవాల్సిందే. టెండర్లు పిలవటం కారణంగా మళ్లీ సగం వరకు కూడా ప్రభుత్వానికే ఆదాయం వస్తుంది. హెచ్ఎండీఏ కు ముఖ్యమంత్రే ఛైర్మన్, మున్సిపల్ మంత్రి వైస్ ఛైర్మన్ ఉంటాడు. కానీ మన ఖర్మ కొద్దీ ఈ ముఖ్యమంత్రే నేనే రాజు, నేనే మంత్రి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాడు. వీళ్లు ఏదైతే నామినేషన పద్దతిలో టెండర్లు పిలిచారో ఆ డిపార్ట్ మెంట్ లో 6 వేల మంది పనిచేస్తున్నారు. వారికి 23 వేలకు పైగా జీతాలు ఇవ్వాల్సి ఉంటే 13, 500 లు మాత్రమే ఇస్తున్నారు. నర్సరీ డిపార్ట్ మెంట్ లో మొక్కలు నాటటానికి, పెంచటానికి, పంచటానికి మీరు చే సిన అవినీతి చిట్టా మా దగ్గర ఉంది. అవుట్ రింగ్ రోడ్ కు సంబంధించి ఒక కంపెనీ పై సిట్ వేశారు. కానీ ఆ సిట్ ఏమైందో తెలియదు. ముఖ్యమంత్రి తో సిట్టింగ్ ద్వారా ఆ సిట్ మాయమైందా? అవుటర్ రింగ్ రోడ్ ను అమ్ముకున్నట్లుగా తయారు చేశారు. అక్కడ మెయింటెనెన్స్ కోసం మొత్తం ఖర్చు ప్రభుత్వం నుంచే పెడుతున్నారు. అసలు అవుటర్ మీద అవుతున్న ప్రమాదాల గురించి ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. అక్కడ ఉండాల్సినంత మంది లేబర్లను కూడా పెట్టటం లేదు. ముఖ్యమంత్రి వద్ద సంచులు మోసే వ్యక్తి ఈ డిపార్ట్ మెంట్ కు వైస్ ఛైర్మన్ అన్నట్లు ఉన్నాడు. రియల్ ఎస్టేట్ సంస్థలను ఇప్పటికే హైడ్రా పేరుతో బెదిరించారు. స్క్వేర్ ఫీట్ కు 150 రూపాయల చొప్పున వారి వద్ద వసూలు చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ సంస్థలను బెదిరించటమనేది వెంటనే మానుకోవాలని హెచ్చరిస్తున్నాని అన్నారు.

# జిల్లావ్యాప్తంగా పోలీసుల నైట్ పెట్రోలింగ్

కడప ఏప్రిల్ 10,

నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసులు జిల్లా వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేశారు.

నేర నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ప్రజల్లో భద్రత భావాన్ని పెంపోదించడం కోసం ప్రతీ రోజు నైట్ పెట్రోలింగ్ విధులు కొనసాగుతున్నాయి. లాక్డ్ హౌస్ ( తాళాలు వేసిన ఇళ్లు ) వద్ద దొంగతనాలు జరగకుండా ప్రత్యేకంగా నిఘా ఉంచారు. కింది స్థాయి సిబ్బంది నుండీ ఎస్సైలు, సి.ఐ లు, డీఎస్పీల దాకా రాత్రి వేళ మరింత అప్రమత్తతతో గస్తీ విధులు, పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. బీట్ తనిఖీ అధికారులు, సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి రవాణా వివరాలు, కొత్త వ్యక్తుల వివరాలు ఆరా తీసి అక్రమ రవాణాను అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు. బీట్ తనిఖీ అధికారులు తరచూ బీట్ పాయింట్స్ తనిఖీ చేసి, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎటువంటి నేరాలు జరగకుండా పకడ్బందీగా గస్తీ విధులు నిర్వర్తించేలా చేస్తున్నారు. లాడ్జి రూమ్స్ లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. లాడ్జిలో ఉంటున్న వారి అధార్ కార్డు పరిశీలించి వారు వివరాలు సేకరించారు. తెల్లవారు జామున వెహికిల్ డ్రైవర్లకు స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూస్తున్నారు.

================================

# గులాబీలో అంతర్మథనం...

హైదరాబాద్, ఏప్రిల్ 10,

ముందు వచ్చిన చెవుల కంటే.. వెనుక వచ్చిన కొమ్ములు వాడి అంటారు. మిగతా రంగాలలో ఏమోగానీ.. రాజకీయాల్లో మాత్రం ఈ సామెత నూటికి నూరు శాతం సరిపోతుంది. అధికారంలోకి రాకముందు పార్టీలు మొత్తం ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడతాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం ఆ అధికారాన్ని మరింత సుస్థిరం చేసుకోవడానికి తాపత్రయపడతాయి. ఇందులో ఆ పార్టీ.. ఈ పార్టీ అని తేడా లేదు.. అన్ని అలానే ఉన్నాయి.తెలంగాణ రాష్ట్రంలో 2014లో జరిగిన ఎన్నికల్లో నాటి తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చింది.. అప్పుడు ఆ పార్టీకి గొప్పగా చెప్పుకునే సీట్లు రాలేదు. దీంతో ఆపరేషన్ ఆకర్ష్ కు తెరలేపింది. టిడిపి నుంచి మొదలు పెడితే కాంగ్రెస్ పార్టీ వరకు అందరూ ఎమ్మెల్యేలను తన పార్టీలో చేర్చుకుంది. చివరికి కమ్యూనిస్టు పార్టీని కూడా వదిలిపెట్టలేదు. నాడు ఈ పరిణామాన్ని గులాబీ పార్టీ రాజకీయ పునరేకీకరణ అని చెప్పింది. అంతేకాదు 2018 లో జరిగిన ఎన్నికల్లోను ఇతర పార్టీల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను తన పార్టీలో చేర్చుకుంది గులాబీ పార్టీ. పైగా వారికి మంత్రి పదవులు కూడా ఇచ్చింది.. నాడు కూడా కేసీఆర్ దానిని రాజకీయ పునరేకికరణ అని చెప్పారు.అప్పుడు ఇతర పార్టీలకు సంబంధించిన ఎమ్మెల్యేలు గులాబీ పార్టీలో చేరుతున్నప్పుడు.. రకరకాల విమర్శలు వచ్చాయి. నాడు అధికారం ఉంది కాబట్టి వాటిని కేసిఆర్ తొక్కిపెట్టారు. ఒరిజినల్ తెలంగాణ కాకుండా.. బంగారు తెలంగాణ బ్యాచ్ హవా పెరిగిపోయిందని అప్పట్లో విమర్శలు వచ్చాయి. అయినప్పటికీ వాటిని కెసిఆర్ పట్టించుకోలేదు. పైగా సొంత మీడియాలో రాజకీయ పునరేకీకరణ అనే కోణంలో కథనాలు రాయించారు. అప్పట్లో కెసిఆర్ మీడియా మీద ఉక్కు పాదం మోపడంతో.. తెలంగాణలో ప్రశ్నించే గొంతుక లేకుండా పోయింది.2023 లో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ తర్వాత గతంలో తను ఎదురైన అనుభవానికి గట్టి రివెంజ్

తీర్చుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావించారు. అందులో భాగంగానే గులాబీ పార్టీలో గెలిచిన కొంతమంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. దీనిని బిఆర్ఎస్ నేతలు విమర్శించారు. సుప్రీంకోర్టు దాకా వెళ్లారు. అనేక సందర్భాల్లో విచారణ పూర్తయిన తర్వాత సుప్రీంకోర్టు ఈ అంశాన్ని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లింది. స్పీకర్ ఎలాగూ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యక్తి కాబట్టి.. ఆ పార్టీకి అనుకూలంగానే నిర్ణయం తీసుకున్నారు. మొత్తంగా గులాబీ పార్టీ ఈ వ్యవహారంలో ఏదో చేయబోయి.. తనే విమర్శల పాలైంది.అటు కాంగ్రెస్ పార్టీ.. ఇటు భారత రాష్ట్ర సమితి ఇప్పుడు తెలంగాణలో ఒక రకమైన ఒత్తిడి వాతావరణాన్ని ఎదుర్కొంటున్నాయి.. భారత రాష్ట్ర సమితి జగిత్యాల మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిని చేర్చుకుంది. ఇది ఎల్ రమణలాంటి వాళ్లకు నచ్చడం లేదు. పైగా వచ్చే ఎన్నికల్లో జీవన్ రెడ్డికి టికెట్ ఇస్తామని గులాబీ పార్టీ పెద్దలనుంచి హామీ లభించినట్లు తెలుస్తోంది. అదే జరిగితే రమణ రాజకీయ భవిష్యత్తు మొత్తం నాశనమైనట్టే. అందువల్లే ఆయన జీవన్ రెడ్డి రాక పట్ల అసంతృప్తితో

ఉన్నట్టు తెలుస్తోంది. మిగతా భారత రాష్ట్ర సమితి నాయకులు కూడా ఇదే ధోరణిలో ఉన్నట్టు సమాచారం. ఒకవేళ జీవన్ రెడ్డి కి ఒక టికెట్ ఇస్తే.. రమణ తన రాజకీయ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వేరే నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు కనిపిస్తోంది. కేవలం జగిత్యాలలోనే కాకుండా.. ఇంకా కొన్ని నియోజకవర్గాలలో భారత రాష్ట్ర సమితి ఆపరేషన్ ఆకర్ష కు తెర లేపినట్టు తెలుస్తోంది. అయితే అక్కడ ఉన్న గులాబీ పార్టీ నేతలు అంతర్మథనంలో



పడుతున్నారని.. తమ రాజకీయ భవిష్యత్తు దృష్ట్యా వేరే నిర్ణయం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని వార్తలు వస్తున్నాయి.ఇక అధికార కాంగ్రెస్ పార్టీలో కూడా పరిస్థితి ఏమంత గొప్పగా లేదు. రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవిని ఆశిస్తున్నారు. అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ పార్టీని కడిగిపారేస్తున్నారు. ఎమ్మెల్సీ విజయశాంతి కూడా ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారు. తన సేవలను పార్టీ వాడుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల శాసన మండలి లో విజయశాంతి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ వ్యవహార శైలి సక్రమంగా లేదని.. ప్రభుత్వంలో కూడా సానుకూల దృక్పథం కనిపించడం లేదని మండిపడ్డారు. ఇంకా కొంతమంది నేతలు కూడా ప్రభుత్వ తీరు పట్ల ఆగ్రహంతో ఉన్నారు. మొత్తంగా చూస్తే అటు బిటి బ్యాచ్.. ఇటు వలస బ్యాచ్.. వల్ల రెండు ప్రధాన పార్టీలు శిరోభారాన్ని ఎదుర్కొంటున్నాయి. అయితే ఈ భారం ఎంతవరకు సాగుతుంది.. వచ్చే ఎన్నికల్లో ఎటువంటి ప్రభావాన్ని చూపిస్తుంది.. ఈ ప్రశ్నలకు త్వరలోనే సమాధానం లభిస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# అంతుపట్టని విజయ్ వ్యూహం

చెన్నై, ఏప్రిల్ 10,

తమిళనాడు రాజకీయాల్లో ఇప్పుడు కొత్త చర్చకు దారితీసిన పేరు దళపతి విజయ్ (సినీ నటుడిగా అపారమైన ప్రజాదరణ సంపాదించిన ఆయన, రాజకీయాల్లోకి అడుగుపెట్టి తనదైన ముద్ర వేయాలని ప్రయత్నిస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన తమిళగ వెట్రి కళగంపార్టీతో ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమవడం రాష్ట్ర రాజకీయాలను ఆసక్తికరంగా మార్చింది.ఇటీవల ఆయన తీసుకున్న కీలక నిర్ణయం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. రాష్ట్రంలోని అన్ని 234 నియోజకవర్గాల్లో ఒంటరిగా పోటీ చేస్తామని ప్రకటించడం ద్వారా విజయ్ తన వ్యూహాన్ని స్పష్టంగా తెలియజేశారు. సాధారణంగా కొత్త పార్టీలు డీఎంకే లేదా అన్నాడీఎంకే వంటి ప్రధాన పార్టీలతో కూటమి కట్టడం ద్వారా తమ ఉనికిని చాటుకోవాలని చూస్తాయి. కానీ విజయ్ మాత్రం ఆ మార్గాన్ని ఎంచుకోకుండా స్వతంత్రంగా ముందుకు సాగుతున్నారు.ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలను విశ్లేషిస్తే కొన్ని ఆసక్తికర అంశాలు బయటపడుతున్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న డీఎంకే ప్రభుత్వంపై

యువత, మహిళలు, ప్రభుత్వ ఉద్యోగుల్లో కొంత అసంతృప్తి పెరుగుతోందని సర్వేలు సూచిస్తున్నాయి. అదే సమయంలో ప్రతిపక్షంగా ఉన్న అన్నాడీఎంకే పట్ల కూడా తటస్థ ఓటర్లలో పూర్తి నమ్మకం కనిపించడం లేదు. ఈ రెండు పార్టీలపై ఉన్న అసంతృప్తిని ఒకే దిశగా మళ్లించాలనే లక్ష్యంతో విజయ్ తన వ్యూహాన్ని రూపొందించుకున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.సర్వే అంచనాల ప్రకారం, టీవీకే పార్టీకి 18 నుండి 20 శాతం వరకు ఓటు షేర్ వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇది సాధారణంగా కొత్త పార్టీకి చాలా పెద్ద సాధనగా భావించవచ్చు. ఈ స్థాయిలో ఓట్లు వస్తే, నేరుగా అధికారంలోకి రావడం కష్టమైనా, ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితిలో విజయ్



'కింగ్ మేకర్'గా మారే అవకాశం ఉందని అంచనాలు వినిపిస్తున్నాయి.విజయ్ వ్యక్తిగత ఇమేజ్ కూడా ఆయనకు పెద్ద బలంగా మారుతోంది. ముఖ్యంగా క్రైస్తవ వర్గం ఓటర్లు ఆయన వైపు మొగ్గు చూపే అవకాశముందని విశ్లేషణలు సూచిస్తున్నాయి. ఇప్పటివరకు ఆ వర్గానికి రాష్ట్ర

స్థాయిలో బలమైన రాజకీయ ప్రత్యామ్నాయం లేకపోవడం కూడా దీనికి కారణంగా చెప్పవచ్చు. దీంతో ఆ వర్గం ఓట్లను ఆకర్షించడంలో టీవీకే కీలక పాత్ర పోషించే అవకాశం ఉ ంది.ఇంకా ఒక ముఖ్యమైన అంశం ఆయన సినీ ప్రభావం. భారీ ఫ్యాన్ బేస్, ముఖ్యంగా యువతలో ఉన్న ఆదరణ ఆయనకు రాజకీయంగా ప్లస్ అవుతోంది. ఈ క్రేజ్‌ను ఓట్లుగా మార్చుకునే దిశగా ఆయన బృందం వ్యూహాలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి విజయ్ తీసుకున్న 'సోలో ఫైట్' నిర్ణయం కేవలం ధైర్యం మాత్రమే కాదు, దాని వెనుక పక్కా రాజకీయ లెక్కలు ఉ న్నాయని స్పష్టంగా కనిపిస్తోంది. ప్రధాన పార్టీల ఓట్లను చీల్చడం ద్వారా తమ స్థాయిని పెంచుకోవడం, తద్వారా రాష్ట్ర రాజకీయాల్లో ప్రభావవంతమైన శక్తిగా ఎదగడం ఆయన లక్ష్యంగా కనిపిస్తోంది. ఈ వ్యూహం ఎంతవరకు ఫలిస్తుందో తెలుసుకోవాలంటే ఎన్నికల ఫలితాల వరకు వేచి చూడాల్సిందే.

# సొంత ఇల్లే లేని దీదీ

ముంబై, ఏప్రిల్ 10, (

వరుసగా మూడుసార్లు హ్యాట్రిక్ విజయం సాధించిన టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ దాదాపు 15 ఏళ్లుగా పశ్చిమ్ బెంగాల్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. బెంగాలీలు ఆమెను 'దీదీ (అక్క)' అని పిలుచుకుంటారు. సుదీర్ఘ కాలం నుంచి సీఎంగా ఉన్నా.. ఆమె మాత్రం నిరాడంబర జీవితం గడుపుతారు. నేటి తరం రాజకీయ నాయకులకు భిన్నంగా కాటన్ చీర, భుజాన గుడ్డ సంచి, కాళ్లకు రబ్బరు చెప్పులతో సామాన్యురాలి మాదిరిగానే ఉంటూ ఏంతో ఆదర్శంగా నిలిచారు. తాజాగా, తనకు సొంత ఇల్లు, కారు, కాదు సెంటు భూమి కూడా లేదని బెంగాల్ సీఎం మమతా వెల్లడించడం మరోసారి చర్చనీయాంశంగా మారింది.పశ్చిమ్ బెంగాల్ శాసనసభ ఎన్నికలల్లో భవానీపూర్ నుంచి పోటీ చేస్తున్న మమతా బెనర్జీ నామినేషన్ వేశారు. నామినేషన్ సమయంలో ఎప్పటిలాగే తన ట్రేడ్‌మార్క్ కాటన్ చీర, రబ్బరు చెప్పులతో సాదాసీదాగా వచ్చారు. దీదీ తన ఎన్నికల అఫిడ్‌విట్‌లో ఆస్తులు, అప్పుల వివరాలను వెల్లడించారు. ప్రస్తుతం తన చేతిలో రూ.75 వేలు, ఇండియన్ బ్యాంక్‌లో తన పేరిట ఉన్న వ్యక్తిగత ఖాతాలో సుమారు రూ.12.4 లక్షలు నగదు ఉన్నట్టు మమతా తెలిపారు. అదే బ్యాంకులోని మరో ఖాతాలో ఎన్నికల ఖర్చుల కోసం రూ.40,000 ఉన్నాయని వెల్లడించారు. మొత్తం బ్యాంకు నిల్వలు దాదాపు రూ.13 లక్షలుగా పేర్కొన్నారు.న వద్ద కేవలం 9.75 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్నాయని, 2021లో వాటి విలువ రూ.88,887గా ఉండేదని, ప్రస్తుతం ధరలు పెరగడంతో రూ.1.75 లక్షలకు చేరింది.స్థిరాస్తుల విషయానికి వస్తే బెంగాల్ ముఖ్యమంత్రికి ఉండటానికి సొంత ఇల్లు లేదు. అలాగే, వ్యవసాయ భూమి, నివాస స్థలాలు,



కనీసం వ్యక్తిగత వాహనం కూడా లేదని అఫిడవిట్‌లో పొందుపరిచారు. గత ఐదేళ్లలో ఆమె ఆస్తులు తగ్గడం గమనార్హం. ఇక, తన పేర2021లో రూ.16.72లక్షల విలువైన చరాస్తులు ఉన్నట్టు వివరించారు. అలాగే, 2025-26 ఆర్థిక సంవత్సరంలో టీడీఎస్ రిఫండ్ రూ.40,600 వచ్చిందని వెల్లడించారు. ఇక, రాయల్టీలు, బ్యాంక్ వడ్డీలు తన ప్రాథమిక ఆదాయ వనరుగా పేర్కొన్నారు. 2024-25లో దీదీ ఆదాయం రూ.23.21 లక్షలు కాగా.. ఇది 2023-24 కంటే (రూ.20.72 లక్షలు) అధికం. అయితే, మమతా బెనర్జీకి అత్యధికంగా ఆదాయం 2021-22లో రూ.38.14 లక్షలుగా ఉంది.క, కాళీఘాట్‌లోని 30

-ః హరీశ్ చటర్జీ వీధిని తన చిరునామాగా నామినేషన్‌లో దీదీ పేర్కొన్నారు. కానీ, ఆ భవనం ఆమె పేరుతో లేదు. ఇప్పటి వరకు తనకంటూ ఒక సొంత ఇల్లు లేదని ఆమె అఫిడవిట్‌లో పేర్కొనడం గమనార్హం. ఇక, 2021 బెంగాల్ ఎన్నికల సమయంలో ఏడీఆర్ నివేదిక ప్రకారం.. దేశంలోనే పేద ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ నిలిచారు. ఆమె ఆస్తులు కేవలం రూ.15 లక్షలే. 2016లో ఇవి రూ.30 లక్షలుగా ఉన్నాయి.

# పురుషులకు ఎంట్రీ లేని టెంపుల్స్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10, (

కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శబరిమలలో 10 నుంచి 50 ఏళ్ల మధ్య వయసున్న మహిళల ప్రవేశంపై ఉన్న ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం మరోసారి గట్టిగా సమర్థించింది. ఇది మహిళల పట్ల చూపుతున్న వివక్ష కాదని, శతాబ్దాలుగా వస్తున్న మతపరమైన ఆచారాలను గౌరవించడమేనని సుప్రీంకోర్టుకు విన్నవించింది. మన దేశంలో కేవలం మహిళలకు మాత్రమే పరిమితమైన, పురుషులను అనుమతించని ఆలయాలు కూడా ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తుచేసింది.శబరిమల కేసుపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని తొమ్మిది మంది సభ్యుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనం గురువారం మూడో రోజు విచారణ చేపట్టింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపిస్తూ.. భక్తి అనేది స్త్రీ, పురుషాధిక్యతలకు సంబంధించిన అంశం కాదని పేర్కొన్నారు.పురుషులకు ప్రవేశం లేని ఆలయాలు: దేవి భగవతి వంటి ఆలయాల్లో పురుషుల ప్రవేశంపై ఆంక్షలు ఉన్నాయని, ఇది కూడా ఆచారంలో భాగమేనని తెలిపారు.మహిళల వేషధారణలో పురుషులు: కేరళలోని మరో ఆలయంలో పురుషులు మహిళల వేషధారణలో వెళ్లే ఆచారాన్ని ప్రస్తావిస్తూ.. మతపరమైన విశ్వాసాలను రాజ్యాంగపరమైన వివక్షతో ముడిపెట్టలేమని అఫిడవిట్‌లో పేర్కొన్నారు.2018లో శబరిమలలో అన్ని వయసుల మహిళలకు ప్రవేశం కల్పిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ తీర్పుపై పెద్ద ఎత్తున రివ్యూ పిటిషన్లు దాఖలవ్వడంతో, 2019లో అప్పటి సీజేఐ రంజన్ గొగొయ్ ఈ కేసును విస్తృత ధర్మాసనానికి బదిలీ చేశారు. ప్రస్తుతం ఈ అంశంపై అత్యున్నత న్యాయస్థానంలో లోతైన విచారణ జరుగుతోంది. ఏది మూఢనమ్మకమో, ఏది ఆచారమో తేల్చగలమని ధర్మాసనం ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం ప్రాధాన్యత సంతరించుకుంది

# తెలంగాణలో 2 లక్షల రేషన్ కార్డుల రద్దు

హైదరాబాద్, ఏప్రిల్ 10,

రాష్ట్రంలో రేషన్ కార్డుల అనర్హుల జాబితాను గుర్తించే పనిలో అధికారులు పడ్డారు. విజిలెన్స్ అధికారులు రహస్యంగా ఆడిట్ నిర్వహించగా.. భారీగా అవకతవకలు ఉన్నట్లు తేలింది. దీంతో ఆ రేషన్ కార్డులను రద్దు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. అంతేకాకుండా రేషన్ కార్డు ద్వారా ఇప్పటివరకు పొందిన సబ్సిడీని కూడా రికవరీ చేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఇప్పుడు రేషన్ కార్డుదారుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.తెలంగాణలో అనర్హులకు 1.40 లక్షల రేషన్ కార్డులను రద్దు చేసినట్లు ఇటీవలె కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ బాంభానియా పార్లమెంటుకు చెప్పిన సంగతి తెలిసిందే. మరోవైపు రేవంత్ రెడ్డి సర్కార్ కూడా అనర్హులు కలిగి ఉన్న రేషన్ కార్డుల ఏరివేత ప్రక్రియను ముమ్మరంగా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే తెలంగాణ విజిలెన్స్ విభాగం.. గుట్టు చప్పుడు కాకుండా.. రేషన్ కార్డులకు సంబంధించి రహస్య ఆడిట్ నిర్వహించగా అందులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. హైదరాబాద్‌లోనే ఏకంగా 2 లక్షల మంది అనర్హులు రేషన్ కార్డులు కలిగి ఉన్నారని తేలింది.పాన్ కార్డు, గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్టీ) నంబర్లను రేషన్ కార్డు డేటాతో విజిలెన్స్ అధికారులు లింక్ చేయగా.. కీలక విషయాలు బయటపడినట్లు తెలుస్తోంది. ఒక్క హైదరాబాద్ నగరంలోనే దాదాపు 2 లక్షల మంది ఆదాయపు పన్ను (ఇన్‌కం ట్యాక్స్) చెల్లించే వారు రేషన్ కార్డులను పొందినట్లు వెల్లడైంది. దీనికి సంబంధించి ఇప్పటికే 80 శాతం వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. ఐటీ పన్ను చెల్లించేవారు, ప్రభుత్వ ఉద్యోగుల రేషన్ కార్డులను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాఫ్ట్‌వేర్‌తో విజిలెన్స్ అధికారులు గుర్తించడం గమనార్హం.మరోవైపు.. అనర్హులుగా తేలిన వారి రేషన్ కార్డులను రద్దు చేయడంపై



ఇప్పుడు అధికారులు దృష్టి సారించారు. ఈ నేపథ్యంలోనే కేవలం రేషన్ కార్డులను రద్దు చేయడం మాత్రమే కాకుండా వారు పొందిన సబ్సిడీని కూడా తిరిగి వసూలు చేసేలా చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు కూడా రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటివరకు రేషన్ కార్డులు పొందిన అనర్హుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత భారీగా రేషన్ కార్డులను జారీ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పోల్చితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో 15 లక్షల కంటే ఎక్కువ రేషన్ కార్డులు ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవలె గణాంకాలు విడుదల చేసింది. ప్రస్తుతం తెలంగాణలో 17,348 రేషన్ దుకాణాలు ఉండగా.. వాటి నుంచి నెలకు 1.05 కోట్ల రేషన్ కార్డు దారులకు సరుకులు తీసుకుంటున్నట్లు కేంద్రం తెలిపింది. వీటిలో 99,36,073 ఫుడ్ సెక్యూరిటీ కార్డులు కాగా.. మరో 5,66,660 అంత్యోదయ అన్న యోజన కార్డులు ఉన్నాయని పేర్కొంది. 5146 అన్నపూర్ణ కార్డులు కూడా ఉన్నట్లు కేంద్రం స్పష్టం చేసింది

---

# తెలంగాణలో ఒంటరి పోరే

హైదరాబాద్, ఏప్రిల్ 10, (

తెలంగాణలో బీజేపీ ఇక ఒంటరిపోరుకే సిద్ధమవుతుంది. ఎటువంటి పొత్తులకు సిద్ధపడకూడదని నిర్ణయించినట్లు కనపడుతుంది. రానున్న కాలంలో టీడీపీ, జనసేనతో పొత్తు పెట్టుకుంటుందన్న ప్రచారాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు బహిరంగంగానే ఖండించారు. ఆ పొత్తు వల్ల ప్రమాదమే కాని... ప్రయోజనం లేదని తెలంగాణ బీజేపీ నేతలు ఫిక్స్ అయినట్లుంది. మొన్నటి మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను ప్రచారానికి రావాలని ఆహ్వానించిన నేతలు తర్వాత మాత్రం ఆ ఆలోచనను విరమించుకున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో ఎవరితో పొత్తు ఉండదని ప్రకటించారు. దీని వెనకకూడా అదే కారణమని అంటున్నారు. టీడీపీ, జనసేనలకు ఆంధ్రాపార్టీలుగా ముద్ర పడింది. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, జనసేన, బీజేపీలు పొత్తులో ఉన్నాయి. అయితే తెలంగాణకు వచ్చే సరికి ఆ పొత్తు పనిచేయదు. కూటమి వికటిస్తుంది. సెంటిమెంట్ అంటుకుంటే అసలుకే మోసం వస్తుంది. అందుకే ఏఎన్నికల్లోనూ టీడీపీ, జనసేనలతో నేరుగా పొత్తు పెట్టుకోకూడదని రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. ఇదే అభిప్రాయం కేంద్ర నాయకత్వంలోనూ ఉంది.తెలంగాణలో బీజేపీ ఒంటరిగా ఎదుగుతుంది. ఇప్పటికే గతం కంటే బలంగా తయారయింది. అలాంటి సమయంలో అనవసరపు పొత్తులకు వెళ్లి పార్టీని ప్రజల్లో పలుచన చేయకూడదని భావిస్తున్నారు. ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి రావడం పెద్ద కష్టమేమీ కాదని, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల నుంచి అసెంబ్లీ ఎన్నికల వరకూ ఇదే సూత్రాన్ని పాటించాలని రాష్ట్ర నాయకత్వం కేంద్ర నాయకత్వానికి తెలియజెప్పిందని, అందుకు హైకమాండ్ కూడా అంగీకరించిందంటున్నారు. మరొకవైపు టీడీపీ, జనసేన ఓటు బ్యాంకు తమకు టర్న్ అయ్యే అవకాశం కూడా లేదని, పొత్తు పెట్టుకుంటే ఆ ఓట్లు పడకపోగా, పడే ఓట్లు కూడా రావన్నది పార్టీ నేతల అంచనాగా ఉంది.

# స్టీల్ బ్యాంక్...

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా ఆదర్శం

నిజామాబాద్, ఏప్రిల్ 10,

సోషల్ మీడియాను తెగ తిడుతుంటాం. అందర్నీ పాడు చేస్తోందని. కానీ కోవిడ్ లాంటి సమయాల్లో, లేదా క్లిష్టమైన సమయాల్లో సోషల్ మీడియానే ప్రముఖ పాత్ర పోషించింది. అనేక ముఖ్యమైన సమాచారాలు, ఆరోగ్య సమాచారాలు, ఇతరులకు సేవ చేసే విషయాలు ఈ వేదిక ద్వారానే ప్రపంచానికి తెలిసాయి.అంతేకాకుండా చాలా మంచి మంచి విషయాలను కూడా సోషల్ మీడియా సమాజం ముందుకు తెస్తుంది. దీంతో సమాజానికి చాలా మేలు చేకూరుతుంది. తాజాగా ఇలాంటి ఓ వార్తే సోషల్ మీడియాలో వచ్చింది. దీంతో ఊరు ఊరంతా మారిపోయింది. పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించింది ఆ గ్రామం. గ్రామంలో ఇంతటి మార్పుకు కారణమైంది మన సోషల్ మీడియానే. ఇదంతా జరిగింది బాసర సమీపంలోని గుండంపల్లి గ్రామం.ఈ రోజుల్లో ప్రతిదీ ప్లాస్టిక్ అయ్యింది. దీంతో కాన్సర్ కి కారణం అవుతోంది. ఏ ఫంక్షన్ జరిగినా, చిన్న కార్యక్రమం జరిగినా.. ప్రయాస పడకూడదని ప్లాస్టిక్ విస్తళ్లు, ప్లాస్టిక్ గ్లాసులను ఆర్డర్ ఇచ్చేస్తున్నారు. వాడేస్తున్నారు, పాడేస్తున్నారు. దీంతో మనుషులకు కేన్సర్ లాంటి రోగాలు రావడంతో పాటు వాటిని తిన్న పశువులు కూడా తీవ్ర అనారోగ్యానికి బలి అవుతున్నాయి.ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న గుండంపల్లి గ్రామస్థులు అలర్ట్ అయ్యారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 500 స్టీల్ ప్లేట్లు, గ్లాసులతో "స్టీల్ బ్యాంకు"ను ఏర్పాటు చేసుకున్నారు. గ్రామంలో జరిగే ప్రతి శుభకార్యంలోనూ వీటినే ఉపయోగిస్తున్నారు. దీంతో ప్లాస్టిక్ వాడకం తగ్గింది. పర్యావరణ పరిరక్షణలో ఇదో కీలక అడుగుగా భావిస్తున్నారు. శుభ కార్యాల్లో ఇందులోనే తిని, వాటిని ప్రజలే శుభ్రం చేసి, తిరిగి ఇచ్చేస్తున్నారు.అలాగే అనుమతి లేకుండా తమ గ్రామంలో విక్రయిస్తున్న ఐస్ క్రీమ్ లపై కూడా అలర్ట్ అయ్యారు గ్రామస్థులు. వాటిని తమ గ్రామంలోకి అనుమతించకూడదని ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. గ్రామ సరిహద్దుల్లోనే ఇలాంటి వాటిని అడ్డుకుంటున్నారు. ఆరోగ్యానికి హాని కలిగించే పదార్థాలను వాడొద్దని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారుగుండంపల్లి గ్రామస్థులందరూ ఐకమత్యంతో స్టీల్ ప్లేట్ల వాడకం, పర్యావరణాన్ని కాపాడలన్న నిర్ణయం తీసుకోవడంతో రాష్ట్రానికి దిక్సూచిగా మారారు. వీరు తీసుకున్న నిర్ణయాన్ని అందరూ ప్రశంసిస్తున్నారు. ఏ ప్రభుత్వ అధికారులు చెప్పకపోయినా, స్వచ్ఛందంగా, ప్రకృతిపై వున్న మమకారంతో, తమ ఆరోగ్యం విషయంలో తీసుకునే శ్రద్ధ కారణంగా, అవగాహన కారణంగా ఈ విజయం వరించింది. అలాగే ప్రతి ఇంటి నుంచి కూడా సహకారం లభించడంతో విజయం సాధించారు.ప్రజల్లో చైతన్యం పెరిగితే మార్పు దానంతట అదే వస్తుందని మరోసారి నిరూపితమైంది.ఒక గ్రామంలో 500 స్టీల్ ప్లేట్లు 20 కార్యక్రమాల్లో వాడితే? 10,000 ప్లాస్టిక్ ప్లేట్ల వినియోగం తగ్గినట్టే. అదే ప్రతి గ్రామం చేస్తే? పర్యావరణానికి ఎంత మేలు జరుగుతుందో ఊహించండి.

=====================

# కారులో జీవన్ లొల్లి...

కరీంనగర్, ఏప్రిల్ 10,

దశాబ్దాల కాలం పాటు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి, ఆ పార్టీ సిద్ధాంతాలను నరనరాల్లో జీర్ణించుకున్న సీనియర్ నేత జీవన్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది. జగిత్యాల కోటలో కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించిన ఈ దిగ్గజ నేత, ఇప్పుడు 'హస్తం' వదిలి 'కారు' ఎక్కేందుకు సిద్ధమయ్యారు. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన అధికారికంగా గులాబీ తీర్థం పుచ్చుకోనుండటం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.జగిత్యాలలో తన రాజకీయ ప్రత్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కాంగ్రెస్‌లోకి చేర్చుకోవడం జీవన్ రెడ్డికి ఏమాత్రం మింగుడుపడలేదు. కష్టకాలంలో పార్టీని నమ్ముకున్న వారిని కాదని, గెలిచిన నేతలను చేర్చుకుంటూ ఓడిన మమ్మల్ని అవమానిస్తారా? అన్న ఆయన ఆవేదన పార్టీలోని పాత కాపుల పరిస్థితికి అద్దం పడుతోంది. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికల తరుణంలో సంజయ్ కుమార్‌కు పార్టీలో అధిక ప్రాధాన్యత ఇవ్వడం జీవన్ రెడ్డిని తీవ్ర అసహనానికి గురిచేసింది. ఆత్మగౌరవం దెబ్బతిన్న చోట ఉండలేక, తన రాజకీయ భవిష్యత్తు కోసం ఆయన బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపారు.బీఆర్ఎస్ అధిష్టానం జీవన్ రెడ్డికి అత్యున్నత స్థాయి గౌరవాన్ని ఇచ్చేందుకు సిద్ధమైంది. గతంలో కె.కేశవరావు నిర్వహించిన సెక్రటరీ జనరల్ పదవిని జీవన్ రెడ్డికి ఆఫర్ చేసినట్లు సమాచారం. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఆయనకు సంకేతాలిచ్చినట్లు తెలుస్తోంది. పార్టీలో కేసీఆర్, కేటీఆర్ తర్వాత అంతటి ప్రాధాన్యత ఉన్న ఈ పదవి ఇదే.! అయితే కొత్తగా వచ్చిన నేతకు ఇంతటి అత్యున్నత పదవి ఇవ్వడంపై బీఆర్ఎస్ లోని కొందరు సీనియర్లు పెదవి విరుస్తున్నట్టు తెలుస్తోంది. ఎంతో కాలంగా పార్టీని అంటిపెట్టుకుని ఉన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేతలను కాదని, నిన్నటిదాకా తమను తీవ్రంగా విమర్శించిన నేతకు రెడ్ కార్పెట్ వేయడం ఏమిటనేది వాళ్ల ఆవేదన.జీవన్ రెడ్డి రాకతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆధిపత్య పోరు మొదలయ్యే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలో గంగుల కమలాకర్ వంటి బలమైన నేతలు ఉండగా, ఇప్పుడు జీవన్ రెడ్డి చేరికతో నాయకత్వ సమీకరణాలు మారిపోనున్నాయి. జగిత్యాలలో నిన్నటి వరకు జీవన్ రెడ్డి, సంజయ్ కుమార్ వర్గాలు వీధి పోరాటాలు చేసుకున్నాయి. ఇప్పుడు అకస్మాత్తుగా నాయకుడు మారడంతో ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు ఎవరి కింద పనిచేయాలో తెలియక గందరగోళంలో ఉన్నారు. సంజయ్ కుమార్ వైఖరికి వ్యతిరేకంగా జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి వెళ్తుండటంతో, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు రెండు గ్రూపులుగా విడిపోయే ప్రమాదం ఉంది.ఇటీవలి ఎన్నికల్లో వరుసగా ఓటమి పాలవుతున్న జీవన్ రెడ్డిని చేర్చుకోవడం వల్ల పార్టీకి వచ్చే మైలేజీ ఎంత అనే చర్చ కూడా సాగుతోంది. జీవన్ రెడ్డికి గతంలో ఉన్నంత ప్రజాబలం లేదని, ఆయన కంటే యువనేతలను ప్రోత్సహించడం మేలని క్షేత్రస్థాయి క్యాడర్ అభిప్రాయపడుతోంది. గతంలో కేకే విషయంలో జరిగిన పరిణామాలను గుర్తు చేస్తూ కొందరు నేతలు అధిష్టానాన్ని హెచ్చరిస్తున్నారు.జీవన్ రెడ్డికి ఉన్న అపారమైన రాజకీయ అనుభవం, సభలో ఆయన వాగ్ధాటి పార్టీకి బలంగా మారుతుందని కేసీఆర్ భావిస్తున్నారు. ఏది ఏమైనా, జీవన్ రెడ్డి నిర్ణయం కరీంనగర్ జిల్లా గులాబీ తోటలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందో లేక వర్గ పోరు అనే ముళ్లను జల్లుతుందో వేచి చూడాలి.

# 2028 నాటికి జిల్లాల పునరవ్యవస్థీకరణ

హైదరాబాద్, ఏప్రిల్ 10,

రాష్ట్రంలో పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమా? లేక రాజకీయంగా పట్టు సాధించడమా? కారణం ఏదైనా తెలంగాణలో జిల్లాల సరిహద్దుల మార్పు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. గత ప్రభుత్వం (బీఆర్ఎస్) చేసిన జిల్లాల విభజనలో లోపాలున్నాయని, శాస్త్రీయత లేదని భావించిన కాంగ్రెస్ సర్కార్, ఇప్పుడు సర్జరీకి సిద్ధమైంది. ఈ మార్పులు కేవలం భౌగోళిక సరిహద్దులకే పరిమితమా? లేక కొత్త జిల్లాల ఏర్పాటుకు దారితీస్తాయా? అన్నది ఆసక్తికరంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విభజనలో కొన్ని ప్రాంతాలను తమ రాజకీయ ప్రయోజనాల కోసం కలిపారని, దీనివల్ల ప్రజలకు దూరాభారం పెరిగిందని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తోంది. రేవంత్ రెడ్డి వ్యూహం ప్రకారం.. కేవలం జిల్లాల సంఖ్యను పెంచడం కాకుండా, భౌగోళికంగా, పరిపాలనా పరంగా ప్రజలకు దగ్గరగా ఉండేలా సరిహద్దులను సవరించడమే ప్రధాన లక్ష్యం. ఇప్పటికే ఐఏఎస్ అధికారుల నుంచి నివేదికలు తెప్పించుకున్న ప్రభుత్వం, ఏ ఏ జిల్లాలను విడగొట్టాలి లేదా ఏ ప్రాంతాలను పక్క జిల్లాల్లో కలపాలి అనే అంశంపై ప్రాథమిక అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం దేశవ్యాప్తంగా జనగణన ప్రక్రియ ప్రారంభం కావడంతో, నిబంధనల ప్రకారం.. జిల్లాల సరిహద్దులను మార్చడానికి వీలులేదు. ఈ ప్రక్రియ 2028 చివరి నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం తన పదవీకాలం ముగిసేలోగా ఈ భారీ ఆపరేషన్ పూర్తి చేయాలని చూస్తోంది.

# కేసీఆర్ వెంట... రెండు సార్లు కేసీఆర్ పై పోటీ..

హైదరాబాద్, ఏప్రిల్ 10,

తెలంగాణ రాజకీయాల్లో జీవన్ రెడ్డిది ఓ ప్రత్యేక శైలి. 1983లో మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచినా ఇంకా సొంత నియోజకవర్గానికి మాత్రమే అంటిపెట్టుకుని ఉన్న అరుదైన నేత. అంతే కాదు ఏ కేసీఆర్‌పై రెండు సార్లు పోటీ చేసారో ఇప్పుడు అదే కేసీఆర్ పార్టీలోకి వెళుతుండటం ఆసక్తికర పరిణామం. ఒకప్పుడు ఎవరినైతే ఓడించడానికి తన సర్వశక్తులూ ఒడ్డారో, నేడు అదే నాయకుడి వెనుక నడవడానికి సిద్ధపడ్డారు. జగిత్యాల ప్రజల తలలో నాలుకగా మెదిలి, కాంగ్రెస్ కోటను కాపాడిన తాటిపర్తి జీవన్ రెడ్డి, నేడు గులాబీ కండువా కప్పుకోవడం వెనుక



రాజకీయ అవసరాలకు మించిన ఆత్మగౌరవం, అసంతృప్తి దాగి ఉన్నాయి.తెలుగు రాష్ట్రాల రాజకీయాలు తెలిసిన ఎవరికైనా జీవన్ రెడ్డి పేరు సుపరిచితం. నేటి ధిగ్గజనేతలు కేసీఆర్, చంద్రబాబు సమకాలికుడే కాదు, 1983లోనే ఎమ్మెల్యే.. యువ మంత్రి, ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. పలు పర్యాయాలు ఓడిపోయినప్పటికీ కాంగ్రెస్ గడ్డుకాలంలో చాలా సందర్భాల్లో జీవన్ రెడ్డి గెలిచి తన ప్రత్యేకత చాటుకున్నారు. అంతే కాదు తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్న వేళ కేసీఆర్ సెంటిమెంటును కొనసాగించేందుకు రాజీనామాలు, ఉపఎన్నికల ఎత్తుగడలు వేసేవారు అలా 2006, 2008 కరీంనగర్ లోక్‌సభ ఉపఎన్నికల్లో కేసీఆర్ పై కాంగ్రెస్ తరపున పోటీకి నిలిచారు. మొదటిసారి రెండు లక్షల ఓట్లతో కేసీఆర్ గెలిచినా.. 2008లో మాత్రం వైఎస్ సహకారంతో జీవన్ రెడ్డి కేసీఆర్ కు ముచ్చెమటలు పట్టించారు. కరీంనగర్ లో తనకు ఎదురు లేదనుకున్న గులాబీ నేతను దాదాపు ఓటమి అంచులదాకా నెట్టి కేవలం 15వేల మెజారిటీ మాత్రమే ఇచ్చారు. కానీ, కాలక్రమేణా పరిస్థితులు మారాయి. నేడు అదే కేసీఆర్ నాయకత్వాన్ని కీర్తిస్తూ, "ప్రజలు కోరిన దానికంటే ఎక్కువే చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్" అని జీవన్ రెడ్డి కీర్తించే దాకా పరిణామాలు మారాయి. శత్రువు నుంచి మిత్రుడిగా మారిన ఈ ప్రస్థానం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.జీవన్ రెడ్డి అంటే సంప్రదాయ రాజకీయ నాయకత్వానికి ఉదాహరణ. ఆయన ఇల్లు, ఆఫీసు చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మానదు. ఆధునిక కార్పొరేట్ రాజకీయాల హంగులు ఆయన దరిచేరలేదు. ఆయన ఆఫీసు డెస్కు దశాబ్దాల నాటి పాత శైలిలో ఉంటుంది. అత్యంత సాధారణంగా ఉండే ఆ గదిలోనే వేల మందిని ప్రతిరోజూ కలుస్తుంటారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసినా ఆయన జీవనశైలి మారలేదు. కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే 'ఓపెన్ డోర్' పాలసీ ఆయనది. గల్ఫ్ బాధితులైనా, స్థానిక పేదలైనా ఆయన వద్దకు వెళ్లి కష్టాలు తీర్చమని అడుగుతారు. ఇంటికి వచ్చిన వారికి పప్పు, పచ్చిపులుసు, మామిడికాయ తొక్కుతో 'సింపుల్ లంగర్' దశాబ్దాలుగా వడ్డిస్తున్నారు. వైఎస్ హయాంలో అత్యధిక సీఎం రిలీఫ్ ఫండ్ సాధించుకున్న నేత కూడా జీవన్ రెడ్డి గారే. కాంగ్రెస్ నాయకులకు ఢిల్లీ పర్యటనలు, 10 జనపథ్ అపాయింట్‌మెంట్ కోసం పడిగాపులు సర్వసాధారణం. కానీ, జీవన్ రెడ్డి శైలి వేరు. ఆయన ఎన్నడూ పదవుల కోసం ఢిల్లీ వీధుల్లో లాబీయింగ్ చేయలేదు. తనకు పదవి రావాలన్నా, పోవాలన్నా అది తన పనితీరు మీద ఆధారపడాలే తప్ప హైకమాండ్ ప్రదక్షిణల వల్ల కాదన్నది ఆయన నమ్మకం. తన నియోజకవర్గమే ఢిల్లీ, ప్రజలే హైకమాండ్ అన్నట్లుగా సాగుతారు. ఇప్పుడు రేవంత్ తో వైరం కూడా ఆ ఆత్మగౌరవ ప్రతిష్టతోనే వచ్చిందని చెబుతారు. 42 ఏళ్ల పాటు పార్టీతో నడిచి నేడు వీడటానికి జీవన్ రెడ్డి చెప్పిన కారణాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడేశాయి. "తెలంగాణ ప్రజలు మార్పు కోసం ఆశపడి ఓటేశారు, కానీ నేడు నిరాశకు గురవుతున్నారు" అని ఆయన చేసిన విమర్శలు చాలా ఘాటైనవి. ఫిరాయింపుల రాజకీయాలను ప్రోత్సహించడం, సీనియర్లకు గౌరవం ఇవ్వకపోవడం వంటి అంశాలు ఆయన ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయి. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు 2014లో ఒంటరి పోరాటం చేసి గెలిచిన తనకు, నేడు సొంత పార్టీలోనే గుర్తింపు కరువైందన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జీవన్ రెడ్డిని కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించింది. 2018లో ఓడిపోతే ఎమ్మెల్సీని చేసింది. అంతకు ముందు కాంగ్రెస్ హయాంలో మంత్రిని చేసింది. మొత్తం 14 సార్లు జీవన్ రెడ్డికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది. బుజ్జగించేందుకు జాతీయ నేతలు, పీసీసీ అధ్యక్షులతో సహ అందరూ ఆయన ఇంటికి వెళ్లి కాంగ్రెస్ లో కొనసాగాలని కోరారు. కేవలం ఒకరితో ఆభిజాత్యానికి పోయి తల్లిలాంటి పార్టీని వీడటం సరికాదని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ లాంటి కుటుంబ పార్టీలోకి వెళ్తే కేసీఆర్ ప్రేమలు ఎప్పటికీ ఉండవని హెచ్చరిస్తున్నారు.జగిత్యాల గడ్డపై తనకంటూ ఒక ముద్ర వేసుకున్న జీవన్ రెడ్డి, ఇప్పుడు కేసీఆర్ గూటికి చేరబోతున్న నేపథ్యంలో.. ఉత్తర తెలంగాణ రాజకీయాల్లో సమీకరణాలు మారతాయా. రాజకీయం అంటే కేవలం అధికారమే కాదు, ఆత్మగౌరవంతో కూడిన ప్రయాణం అని జీవన్ రెడ్డి చెప్పకనే చెబుతున్నారు. బిఆర్ఎస్‌లో ఆయన ప్రస్థానం ఎలా సాగుతుందో.. తన కోడలికి రాజకీయ వారసత్వం అప్పగించి వానప్రస్తంలోకి జారుకుంటారో చూడాలి!

# సైడ్ పార్టీని పట్టుకున్న కవిత వ్యూహం ఏంటి..?

హైదరాబాద్, ఏప్రిల్ 10,

రాజకీయం అంటేనే ఎత్తుగడలు.. మరీ ముఖ్యంగా సొంత గూడు వదిలి బయటకు వచ్చిన నేతలు వేసే అడుగులు చదరంగంలో ఎత్తుల కంటే వేగంగా మారుతుంటాయి. ఈ నెలలోనే ఎజెండాను ప్రకటిస్తానని చెబుతున్న మాజీ ఎంపీ కవిత ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నారు. సహజంగా కొత్త పార్టీ పెడితే అధికార పక్షాన్ని టార్గెట్ చేయడం ఆనవాయితీ.. కానీ, కవిత మాత్రం దీనికి భిన్నంగా వెళ్తున్నారు. అధికార కాంగ్రెస్‌ను కాదని, బలహీనపడ్డ 'కారు' (బీఆర్ఎస్) వెంటే ఆమె ఎందుకు పడుతున్నారు..? ఈ వ్యూహం వెనుక ఉన్న అసలు లెక్కలేంటో చూద్దాం. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదన్న వాదన బలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ఐకాన్ లీడర్‌గా ఎదిగారు. ఆయన ఇమేజ్ మరోసారి పార్టీని అధికారంలోకి తెస్తుందన్న విశ్వాసం ప్రజల్లో ఉంది. ఇలాంటి సమయంలో బలంగా ఉన్న రేవంత్ రెడ్డిని కదిపితే అనవసరమైన ఇబ్బందులు తప్ప ప్రయోజనం ఉండదని కవిత భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే రేవంత్ రెడ్డి జోలికి వెళ్లకుండా, తన రాజకీయ భవిష్యత్తు కోసం మరో మార్గాన్ని ఎంచుకున్నారు. అదే కారు పార్టీని కంగారు పెట్టడం. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎన్నో ప్రాజెక్టులు, పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ.. కుటుంబ పాలన, అవినీతి ఆరోపణలు ఆ పార్టీని దెబ్బతీశాయి. గత అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ ఘోర పరాజయాన్ని మూట గట్టుకుంది. ఇప్పుడు బీఆర్ఎస్‌లో నాయకత్వ లేమి, అంతర్గత కలహాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం కావడం, కేటీఆర్-హరీష్ రావు మధ్య విభేదాల వాదనలు వినిపిస్తుండడంతో ఆ పార్టీ క్యాడర్ అయోమయంలో ఉంది. ఈ అనిశ్చిత వాతావరణమే తనకు అనుకూలమని కవిత అంచనా వేస్తున్నారు.ఓటు బ్యాంకు బీఆర్ఎస్ పార్టీకి క్షేత్ర స్థాయిలో ఇప్పటికీ బలమైన కేడర్ ఉంది. ఆ కేడర్ ఇప్పుడు నిరుత్సాహంలో ఉండడంతో, వారిని తన వైపు తిప్పుకోవాలన్నది కవిత పక్కా ప్లాన్. బీజేపీకి నాయకులు ఉన్నా క్షేత్ర స్థాయి ఓటు బ్యాంకు తక్కువగా ఉండడంతో, ఆమె దృష్టి అంతా బీఆర్ఎస్ కేడర్‌పైనే ఉంది. 'కారు'లోని అసంతృప్త నేతలను, నాయకత్వం కోసం వెతుకుతున్న కార్యకర్తలను చేరదీయడం ద్వారా తన కొత్త పార్టీని బలోపేతం చేసుకోవాలని వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరన్నది జగమెరిగిన సత్యం. నిన్నటి వరకు అదే పార్టీలో ఉండి, ఇప్పుడు అదే పార్టీ ఓటు బ్యాంకును కొల్లగొట్టాలని చూడడం రాజకీయ చదరంగంలో ఒక భాగమే. కవిత వేస్తున్న ఈ 'రివర్స్ వ్యూహం' ఎంత వరకు ఫలిస్తుంది..? కేసీఆర్ నిర్మించిన కోటలో ఆమె చీలిక తీసుకురాగలదా? అన్నది ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఈ నెల 25న కవిత ప్రకటించబోయే జెండా, అజెండాలో బీఆర్ఎస్ పార్టీకి సంబంధించి ఎలాంటి అంశాలు ఉంటాయన్నది కీలకం. కాంగ్రెస్‌ను కాదని బీఆర్ఎస్‌ను టార్గెట్ చేయడం ద్వారా ఆమె తెలంగాణ రాజకీయ చిత్రపటాన్ని మార్చాలని చూస్తున్నారు. ఒకవేళ బీఆర్ఎస్ కేడర్ ఆమె వైపు మొగ్గు చూపితే, రాష్ట్రంలో విపక్ష హోదా కోసం సరికొత్త పోరాటం మొదలవుతుంది. ఏదేమైనా కవిత వేస్తున్న ఈ ఎత్తుగడలు గులాబీ శ్రేణుల్లో మాత్రం గుబులు పుట్టిస్తున్నాయి.

# పొంచి ఉన్న తాగు నీటి సంక్షోభం

హైదరాబాద్, ఏప్రిల్ 10

తెలంగాణలోని నీటి జలాశయాలు దాదాపు ఎండిపోయే పరిస్థితికి చేరుకున్నాయి. దీంతో హైదరాబాద్ కు నీటిఎద్దడి సమస్య తలెత్తుతుందన్న అలెర్ట్ ఇప్పటికే అందింది. వేసవి కాలంలో నీటి ఎద్దడి మామూలే. గతలో ఎన్నడూ లేని విధంగా ఎండల తీవ్రత ఈ ఏడాది మార్చి నెల నుంచి ఉండటంతో నీటి సరఫరా జలమండలికి కష్టంగా మారింది. మార్చి మొదటి వారం నుంచే ట్యాంకర్లను బుక్ చేసుకుంటున్నారంటే పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుందని చెప్పాలి. మరొకవైపు గతంలో రోజుకు గంట నుంచి రెండు గంటల పాటు వచ్చే నల్లా నీరు ఇప్పుడు అరగంట వచ్చిన తర్వాత సన్నటి ధార వస్తుండటం మంచినీటి ఎద్దడికి ఉదాహరణగా చూడాలి.సాగునీటి సంగతి పక్కన పెడితే తాగు నీటికి కూడా ఈ ఏడాది ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు. అందుకే నీటివృధాను అరికట్టాలని జలమండలి అధికారులు ఎప్పటికప్పుడు నగర ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. గతంలో మే నెలలో కొంత నీటి ఎద్దడి ఉండేది.

# శ్రీకాకుళం జిల్లా వెనుకబడిన జిల్లా కాదు.. అవకాశాల గని!

## సి.ఎస్.ఆర్ సదస్సులో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం, ఏప్రిల్ 10(భారత శక్తి ): జిల్లాను ఇకపై ఎవరూ వెనుకబడిన ప్రాంతంగా చూడకూడదని ఇది అపారమైన అవకాశాలకు నెలవని (డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆపర్చునిటీ) కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమైన 'పి-4' స్ఫూర్తితో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో వికసిత భారత్ లక్ష్యానికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. నగర శివారులోని శాంతి కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం 'టైనీ లూప్', బచ్ పన్ బచావో సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన దక్షిణ భారత 3వ సి.ఎస్.ఆర్ (కార్పొరేట్ సామాజిక బాధ్యత) సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు.

హైదరాబాద్‌లో జరిగిన సి.ఎస్.ఆర్ సదస్సుకు హాజరైన పి.యు.సి చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్.. అటువంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని శ్రీకాకుళంలో నిర్వహించేలా చేయడంలో కీలక పాత్ర పోషించారని మంత్రి కొనియాడారు. ఆయన పట్టుదల, నిరంతర కృషి వల్లే నేడు 50 స్వచ్ఛంద సంస్థలు, 13 దిగ్గజ కార్పొరేట్ కంపెనీలు మన జిల్లాలో ఒకే వేదికపైకి రాగలిగాయని పేర్కొన్నారు. జిల్లాలో సామాజిక బాధ్యత నిధుల వినియోగాన్ని వివరిస్తూ.. కోల్ ఇండియా సంస్థ తన సి.ఎస్.ఆర్ నిధులతో సాగరమాల పథకం కింద తీరప్రాంత మత్స్యకార గ్రామాల్లో సోలార్ లైట్లను ఏర్పాటు చేసిందని, ఇది క్షేత్రస్థాయిలో వచ్చిన గొప్ప మార్పు అని మంత్రి గుర్తుచేశారు. "భారతదేశంలో కంపెనీల నికర లాభంలో 2 శాతాన్ని సామాజిక సేవకు కేటాయించాలని కేంద్రం చట్టం తెచ్చింది. అయితే చాలామంది పారిశ్రామికవేత్తలకు నిధులు ఉన్నా, సేవారంగంలో అనుభవం ఉండదు. అటువంటి వారికి 'టైనీ లూప్', 'బచ్‌పన్ బచావో' వంటి సంస్థలు మార్గదర్శకత్వం వహిస్తూ వారధిలా నిలుస్తున్నాయి" అని ప్రశంసించారు. జిల్లా ఎదుగుతున్న తీరును చూసి యువతలో ఆత్మవిశ్వాసం పెరుగుతోందని, ఆరోగ్యం, విద్య, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా 'సి.ఎస్.ఆర్' సెల్ ద్వారా నియోజకవర్గాల వారీగా అభివృద్ధి పనులకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.

సిద్ధంగా డి.పి.ఆర్లు: కలెక్టర్

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటికే రూ. 41.44 కోట్ల సి.ఎస్.ఆర్ నిధులు వినియోగించామని, మరో రూ. 45 కోట్లతో సరికొత్త ప్రాజెక్టు నివేదికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. టెక్ మహేంద్ర, విప్రో, ఇన్ఫోసిస్, కోరమాండల్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, లూపిన్, ఇండియా ఐటి సొల్యూషన్స్, క్యూ సిటీ, రెడెసినర్జీస్, మాకాఫ్, కో ఐటి సొల్యూషన్స్, కాగ్నిజెంట్, కేప్జెమిని వంటి ప్రముఖ సంస్థల భాగస్వామ్యం జిల్లా ముఖచిత్రాన్ని మార్చనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా పారిశ్రామిక పెట్టుబడులకు అత్యుత్తమ ప్రాంతమని, పెట్టుబడిదారులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన వంశధార, నాగావళి నదుల నీటి లభ్యతతో పాటు అద్భుతమైన రవాణా వనరులు ఉన్నాయని పేర్కొన్నారు. నిర్మాణంలో ఉన్న మూలపేట పోర్టు, త్వరలో అందుబాటులోకి రానున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, ఇప్పటికే ఉన్న జాతీయ రహదారులు జిల్లా ముఖచిత్రాన్ని మార్చనున్నాయని వివరించారు. కొత్త పరిశ్రమల ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యమని, పెట్టుబడిదారులకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలా మద్దతు ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. జిల్లాను పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, మామిడి గోవిందరావు మాట్లాడుతూ.. జిల్లాలోని యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని కోరారు. వంశధార మిగులు భూముల్లో పరిశ్రమల ఏర్పాటు, గ్రామాలను దత్తత తీసుకోవడం వంటి చర్యల ద్వారా వలసలను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో కె. సాయి ప్రత్యూష,

సోయల్ హెల్త్ ప్రతినిధి ఫల్గుణ రాజు, టెక్ మహేంద్ర, విప్రో, ఇన్ఫోసిస్, కోరమాండల్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, లూపిన్, ఇండియా ఐటి సొల్యూషన్స్, క్యూ సిటీ, రెడెసినర్జీస్, మాకాఫ్, కో ఐటి సొల్యూషన్స్, కాగ్నిజెంట్, కేప్జెమిని, తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పూలే జయంతి వేడుకల రాష్ట్ర కన్వీనర్‌గా బొల్లం లింగమూర్తి

## ప్రభుత్వ అధికారిక ఉత్సవ కమిటీలో కరీంనగర్ నేతకు చోటు

హైదరాబాద్/కరీంనగర్, ఏప్రిల్ 10(భారత శక్తి)

మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 11న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అధికారిక ఉత్సవాల కమిటీ కన్వీనర్‌గా కరీంనగర్‌కు చెందిన తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలుతమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉత్సవ కమిటీ చైర్మన్ వి.హనుమంతరావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ కు లింగమూర్తి కృతజ్ఞతలు తెలిపారు. బీసీల సమస్యల పరిష్కారం కోసం సాగిస్తున్న పోరాటాలకు గుర్తింపుగానే ఈ పదవి దక్కినట్లు ఆయన పేర్కొన్నారు.జయంతి వేడుకలను విజయవంతం చేయాలి.

ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పూలే జయంతి ఉత్సవాల్లో ప్రజలు, బీసీ సంఘాల నేతలు పెద్ద ఎత్తున పాల్గొనాలి. మహాత్మా పూలే ఆశయాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలి. ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సజావుగా సాగేలా కృషి చేస్తామని ఆయన వెల్లడించారు.

# ఆపదలో ఉన్న విద్యార్థినికి అండగా మహర్షి హైస్కూల్...రూ. 55 వేల ఆర్థిక సాయం.

## పవర్‌లూమ్ కార్మికుడి బిడ్డకు ప్రాణదానం.. విరాళాలు సేకరించి అప్పగించిన తోటి విద్యార్థులు.

ఉచిత విద్యను ప్రకటించిన పాఠశాల యాజమాన్యం.

భారత శక్తి, రాజన్న సిరిసిల్ల, మార్చి10: సిరిసిల్ల పట్టణంలోని మహర్షి హైస్కూల్ యాజమాన్యం మరియు విద్యార్థులు గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారు. తమ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న అంబటి సహస్ర అనే విద్యార్థిని ప్రాణాలను కాపాడుకునేందుకు అంతా ఏకమై అండగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే.. అంబటి వేణు కుమార్తె సహస్ర గత కొంతకాలంగా తీవ్రమైన కాలేయ (లివర్) సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. ఈ క్రమంలో లివర్ మార్పిడి ఒక్కటే పరిష్కారమని వైద్యులు సూచించారు. అయితే ఇందుకు సుమారు 20 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని చెప్పడంతో, సాధారణ పవర్ లూమ్ కార్మికుడైన వేణు తన ఆర్థిక స్తోమత చాలక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న మహర్షి హైస్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు మానవతా దృక్పథంతో విరాళాలు సేకరించారు. సేకరించిన 55 వేల రూపాయల నగదును శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో అంబటి వేణుకు అందజేశారు. ఈ నగదుతో పాటు, సహస్రకు వచ్చే విద్యా సంవత్సరం ఎటువంటి ఫీజులు తీసుకోకుండా పూర్తి ఉచితంగా విద్యను అందిస్తామని పాఠశాల యాజమాన్యం ప్రకటించింది. ప్రస్తుతం



సహస్రకు లివర్ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బూర శ్రీనివాస్, ప్రిన్సిపాల్ శ్వేత, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కష్టకాలంలో ఆదుకున్న స్కూల్ బృందానికి సహస్ర కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ ఈ-గవర్నెన్స్ అవార్డుకు యాదాద్రి ఆలయం ఎంపిక



భారత శక్తి జిల్లా ప్రతినిధి (యాదాద్రి భువనగిరి), ఏప్రిల్ 10:

భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రధానం చేసే జాతీయ ఈ-గవర్నెన్స్ అవార్డులలో ఈ సంవత్సరం ఆధ్యాత్మికత, పర్యాటకం (టెంపుల్) కేటగిరీలో తెలంగాణ రాష్ట్రం నుండి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఎంపిక అయినట్లు శుక్రవారం ఆలయ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో జాతీయ ఈ-గవర్నెన్స్ ఢిల్లీ అధికారుల బృందం వారు దేవస్థానానికి విచ్చేసి రెండు రోజుల నుండి దేవస్థానం నందే ఉండి అమలుపరచబడుచున్న ఈ-ఆఫీస్ మరియు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయబడిన ఆన్లైన్ సేవలను ఈ-హుండీ, కంప్యూటరైజేషన్ సేవలు, కియోస్క్ మిషన్ ద్వారా సేవలు వాటి నిర్వహణ తీరును, భవిష్యత్తులో పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయుటకు అవకాశము కలిగి ఉన్న తదితర అంశములను పరిపాలన నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించి నివేదికను రూపొందించి ఉన్నారు.

ఈ నివేదిక ఆధారముగా యాదగిరిగుట్ట దేవస్థానం కూడా ఇట్టి అవార్డుకు ఎంపిక కాబడుటకు అవకాశము కలదు. ఈ సందర్భంగా పరిశీలనకు విచ్చేసిన ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ అధికారులైన రాకేష్, రాజేష్ లు దేవస్థానం నందు అమలుపరచబడుతున్న సేవల పట్ల సంతృప్తిని వ్యక్తపరిచి నివేదికను రూపొందించినట్లుగా పేర్కొన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి విరాళాలు అందజేత

## -దైవభక్తితో ముందుకొచ్చి విరాళం అందజేసిన దాతలు శంకర్ రెడ్డి,నర్సారెడ్డి కి ఘన సన్మానం

జిన్నారం మున్సిపల్, ఏప్రిల్10 (భారత శక్తి న్యూస్):

సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి దైవ భక్తితో మా వంతు సహకారం చేస్తామంటూ ముందుకొచ్చిన దాతలు కోపరేట్ బ్యాంక్ మాజీ చైర్మన్ శంకర్ రెడ్డి 50,000 లైట్ వెయిట్ కరీంనగర్ ఇటుక , మూడో వార్డ్ కౌన్సిలర్ శంకరప్ప 50 బ్యాగుల సిమెంట్, జంగంపేట్ నర్సారెడ్డి మాజీ వార్డ్ నెంబర్ 25 బ్యాగుల సిమెంట్ అందజేయడానికి ముందుకు వచ్చి దైవభక్తిలో అందజేశారు. ప్రతి ఒకరు దైవభక్తితో తోచిన సహకారం అందజేయాలని భక్తి భావం పెంపొందించుకోవాలని వారు అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ సభ్యులు మాట్లాడుతూ ఎల్లప్పుడూ అమ్మవారి కృపా కటాక్షం అందరిపై ఉంటుందని సహకారం అందించడానికి ముందుకు వచ్చిన పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సభ్యులు జి.వెంకటేశం గౌడ్ మాజీ ఎంపిటిసి, అంత రెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి మాజీ వార్డ్ మెంబర్,ఏర్పుల లింగం మాజీ వార్డు మెంబర్,తోట నర్సింగ్ రావు గుడి ఉత్సా కమిటీ సభ్యులు, జోగు వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, బ్రహ్మేందర్ గౌడ్, యాదయ్య, బిక్షపతి తదితరులు పాల్గొని ధాతలను ఘనంగా సన్మానించారు. ఎల్లప్పుడు వారి కుటుంబాలకు పోచమ్మ తల్లి దీవెనలు ఉంటాయని వారు అమ్మవారిని వేడుకుంటున్నట్లు తెలిపారు.



# నవయుగ వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే

## (ఏప్రిల్11'వ'తేదీ మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా )

చదువులేకపోతే జ్ఞానం రాదు.జ్ఞానం లేకపోతే నైతిక విలువలుండవు.నైతిక విలువలు లేకపోతే అభివృద్ధి సాధ్యం కాదు. ప్రగతి లేక పోతే సంపద ఉండదు. సమాజంలోని అట్టడుగు వర్గాలకి చదువొక్కటే ఉంటే ఇవన్నీ లభిస్తాయి. నిజమైన విధ్య సాధికారితనిస్తుంది .తప్పుని తప్పనీ ఒప్పుని ఒప్పనీ చెప్పగల ధైర్యాన్నిస్తుంది.

మహాత్మా జ్యోతిరావు పూలే

సామాజిక తత్వ వేత్త సామాజిక ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఆధునిక భారతీయ బహుజన సంఘ సంస్కర్త 'నవయుగ వైతాళికుడు. వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన' మాలి' కులంలో మహారాష్ట్రలోని సతారా జిల్లాలో 1827 ఏప్రిల్ 11 వ తేదీన జన్మించాడు.

పూలే చదువు పట్ల ఉన్న ఆసక్తినిగమనించిన ఒక ముస్లిం టీచర్ పూణేలో క్రైస్తవ స్కాటిష్ మిషన్ నడుపు తున్న పాఠశాలలో 1841 లో చేర్పించాడు.

పూలే బహుముఖ ప్రజ్ఞాశాలి

పూలే బహుముఖ ప్రజ్ఞ కలిగిన విద్యార్థిగా గుర్తింపు పొందాడు. శాస్త్రీయ దృక్పథం విమర్శనాత్మక విశ్లేషణ సామర్థ్యం కలిగిన ఉత్తమ విద్యార్థిగా అధ్యాపక వర్గం మన్ననలను పొందాడు.

విద్యా రంగం మార్గదర్శి

భారత దేశానికి సామాజిక రంగం విధ్య రంగాల్లో మార్గదర్శనం చేసిన మహనీయులు . పూలే. బోధనల స్పూర్తితో ఎంతో మంది సంఘ సంస్కరణలకు శ్రీకారం చుట్టారు.

జ్యోతిరావు పూలే సమాజానికి వెలుగుదివ్వె

సమాజంలో నిరక్షరాస్యత అంటరానితనం 'అస్పృశ్యత కులతత్వం' కుటుంబ వ్యవస్థలో కొనసాగుతున్న వివక్షను పూలే ప్రశ్నించాడు. మూడవిశ్వాసాలు ' బ్రాహ్మణ ఆధిక్యత ' సామాజిక దురాచారాలు 'బాల్య వివాహాలు కొనసాగుతున్న కాలములో ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనను వ్యతిరేకిస్తూ ప్రజల ఆర్థిక ' సామాజిక 'సమానత్వం కోసం వెనుకబడిన బహుజన ప్రజల హక్కుల రక్షణ సంస్కృతి సంరక్షణ కోసం ఉద్యమాలు నిర్వహించిన జ్యోతి రావు పూలే స్వయం కృషితో దేశానికి వెలుగు దివ్వె అయ్యారు.

సామాజిక ఉద్యమకారుడు పూలే

జ్యోతిరావు పూలే మరాఠీ' ఇంగ్లీష్ భాషలు చదువుకుని రెండు భాషల్లో అనేక రచనలు చేసి సమాజాన్ని ప్రభావితం చేసిన గొప్ప సామాజిక ఉద్యమకారుడు. సామాజిక వివక్షను ప్రశ్నించాడు. మనుషులంతాసమానమేనని దేవుడు ఒక్కడే అని దేవుడు ముందు అందరూ సమానమేనని దేవుడిని కొలవడానికి మధ్యవర్తులుగా పూజారులు' బ్రహ్మణులు అక్కర లేదని పూలే ప్రబోధించారు.

మానవవాద ప్రదాతబి పూలే

మానవుడే మాధవుడని మానవీయతే ఆధ్యాత్మికత అని. మానవులు అందరు సమానమేనని. మానవ వాదాన్ని విశేష ప్రచారంలోకి తీసుకొచ్చాడు.

కుల రహిత సమాజం కోసం కృషి

మనిషి మనిషిని గౌరవించాలని ఆత్మ గౌరవంతోబతకాలని .కులాన్ని బట్టి కాకుండా గుణాన్ని బట్టి గౌరవించాలని. తన జీవితమంతా కుల రహిత సమాజం కొరకు పోరాటాలు చేశాడు .

చరిత్ర అధ్యయనంతో ప్రభావితమైన పూలే

పాశ్చాత్య దేశాల్లోని ప్రజాస్వామ్య వ్యవస్థలను విలువలను సంస్కృతిని జీవన విధానాన్ని విశేషంగా అధ్యయనం చేశాడు. జ్యోతిరావు పూలే శివాజీ జీవిత చరిత్ర 1791లో థామస్ పేయిన్ రాసిన మానవ హక్కుల పుస్తకం అమెరికా అధ్యక్షులు జార్జ్ వాషింగ్టన్ జీవిత చరిత్ర ఫ్రెంచి విప్లవం చరిత్ర అమెరికా విప్లవ చరిత్ర చదివిన ప్రభావంతో ప్రేరేపితుడైన గొప్ప దేశభక్తి పరుడు పూలే .



విధ్య ఆయుధం బి పూలే

భారతదేశంలో కులాలు లేకుండా అవిద్య(నిరక్షరాస్యత) నుండి బయటపడాలని అందుకొరకు ఆధునిక విద్య ఆయుధం వంటిది అని పూలే భావించాడు.

సామాజిక సమత బిమూఢ విశ్వాసాల బినిర్మూలన పూలే

మూఢనమ్మకాలు తొలగించాలని ఏ కులం గొప్పది కాదు. ఏ కులం చిన్నది కాదు. అన్ని కులాలు సామానమే అని సామాజిక సమత తమ అభిమతం గా భావించిన పూలే బ్రాహ్మణులను కలుపుకొని అనేక సంఘసంస్కరణ చేపట్టాడు.

మహిళా విధ్య బిమహిళా సాధికారతబి పూలే

సమాజంలో సగ భాగం వున్న స్త్రీలు అభివృద్ధి చెందక పోతే సమాజ అభివృధి సాధ్యం కాదని భావించిన పూలే పూణే లో1848 ఆగస్టులో బాలికల కొరకు పాటశాల స్థాపించాడు. పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించాడు.అంటరానివారికి( శూద్రులకు) బోధించడానికి ఎవరు ముందుకు రాలేదు. జ్యోతిరావు పూలే సావిత్రీబాయి పూలే వారికి బోధించారు.

పూణేలో మొదటి దళిత పాఠశాల స్థాపన

1848లో పూణేలో మొట్ట మొదటి దళిత పాటశాల స్థాపించాడు.1851లో మరో 2 పాఠశాలలు '1855 లో రాత్రి బడి స్థాపించి కార్మికులకు విద్యను అందించాడు. విధ్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త జ్యోతిరావు పూలే .

వితంతువివాహాలను ప్రోత్సహించాడు

పూలే మహిళావిద్యను ప్రోత్సహించారు. వితంతువుల కష్టాలను చూసి చలించి పోయాడు.వితశీతు వివాహాలను బాల్య వివాహాలనుఎ ప్రోత్సహించారు. బాల్య వివాహాల వల్ల15బి20యేళ్ల లోపే వితంతువులై దుర్భర జీవితాలను గడుపుతున్న వితంతువులను మానవతా దృక్పథంతో చేరదీసి వారి పెళ్లిల్లు చేసి వారి పిల్లలను పోషించాలని వారికోసం స్కూల్లు, హాస్టల్లు ప్రారంభించారు.

ప్రత్యామ్నాయ వివాహ వ్యవస్థ

1873బి75లో బ్రాహ్మణ పురోహితులు లేకుండా "జున్నార్"పరిసర ప్రాంతాల్లో సుమారు40 గ్రామాల్లో పెళ్ళిలు నిర్వహించి ప్రత్యామ్నాయ వివాహ వ్యవస్థను పూలే ప్రోత్సాహించాడు.

వితంతు వివాహాలు చైతన్యం

వితంతు పునర్వివాహం గురించిప్రజల్లో చైతన్యం తెచ్చాడు.స్వయంగా వితశీతువులకు వివాహం జరిపించాడు.1864 లో "బాల హత్య ప్రతిబంధక్ గృహ " స్థాపించి వితశీతువులైన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచాడు.

మొదటి సంస్కరణ ఉద్యమం పూలే

1873లో "సత్య శోదక్" సమాజాన్ని నెలకొల్పి శూద్రులను బ్రాహ్మణుల చెర నుండి కాపాడటానికి ఈ సంస్థను స్థాపించి దేశంలో మొట్టమొదటి సంస్కరణ ఉద్యమానికి శ్రీకారం చుట్టాడు. విగ్రహారాధన ఖండించాడు. స్త్రీ 'పురుషుల మధ్య లింగ వివక్షతను పూలే నిరసించాడు . సమానత్వం' స్వేచ్ఛ' ఐక్యమైత్యంతో కూడిన నవ సమాజాన్ని కాంక్షించాడు

అట్టడుగు వర్గాల చైతన్యం కోసంబి విద్యే ఆయుధంబి పూలే

నిమ్న వర్గాల బాల బాలికలకు విధ్య అందిస్తే రాబోయే తరం సామాజికంగా ఎదుగుతుందని భావించాడు. అట్టడుగు వర్గాల ప్రజల చైతన్యం కోసం విద్యే ఆయుధం అని ప్రబోధించిన నవ భారత నిర్మాత జ్యోతిరావు పూలే అని సామాజిక వేత్తలు పేర్కోవడం

గమనార్హం. పూలే కృషిని చూసిన డాక్టర్ అంబేద్కర్ తండ్రి రాంజీ ఎంతగానో ప్రభావిత మయ్యాడు.తన పిల్లలను బాగా చదివించాలని భావించాడు. ఆనాటి సమాజంలో బాల్య వివాహాలుజరిగేవి.సావిత్రిబాయి పూలేతో జ్యోతిబాపూలే పెళ్లి జరిగినపుడు వారిద్దరూ మైనార్టీ తీరని వారే. సావిత్రిబాయినీ విధ్యా వంతురాలుని చేసి టీచర్గ తీర్చిదిద్ది పాఠశాలలను నడిపించాడు. సావిత్రీబాయి స్త్రీ విద్యకు తొలి మహిళా టీచర్ గా చరిత్రలో నిలిచారు .సమాజ సేవా సంస్కారాన్ని అలవర్చుకొని సావిత్రిబాయి పూలే ప్లేగు వ్యాధి బాధితులకు సేవలు చేస్తూ సావిత్రీ బాయి పూలే 1897లో చనిపోయారు .మరణించే వరకు సేవలను కొనసాగించి ఆదర్శ ఇల్లాలుగా ఉపాధ్యాయులుగా ప్రసిద్ధి చెందారు .సంఘ సేవకురాలుగా దేశానికి తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా ప్రసిద్ధి చెందారు. సమాజం కోసం సంఘ సంస్కరణల కోసం విశేష కృషి చేసిన జ్యోతిరావు పూలే దేశంలో అనేక మంది సంఘ సంస్కర్తలను ఆకర్షించాడు.

సమానహక్కుతో కూడిన ఆధునిక విధ్య బిపూలే

పూలే మహారాష్ట్ర 'గుజరాత్ 'బెంగాల్' పంజాబ్ 'ఉత్తర ప్రదేశ్ 'మధ్యప్రదేశ్ లోఅనేక పాటశాలలు నెలకొల్పారు.నేడు మనం చూస్తున్న సమాన హక్కులతో కూడిన ఆదునిక విద్య 'ఆధునిక సైన్సు ' అభివృద్ధి చేశీదడానికి పూలే చూపిన మార్గం గొప్పదని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేర్కోవడం గమనార్హం.

పూలే అజాత శత్రువు

పూలే చేపట్టిన సామాజిక సంస్కరణ ఉద్యమము గిట్టని అగ్రవర్ణాల వారు హత్య చేయడానికి వస్తే వారిని తన సంస్కరణల ఉద్యమంలో భాగస్వాములను చేసి తమ అనుచరులుగా మార్చుకున్న గొప్ప మానవతావాది. అజాత శత్రువు పూలే బ్రహ్మనేతరులను టీచర్లుగా నియమించాలని హంటర్ కమిషన్ కుచేసిన విజ్ఞప్తిని నాటి బ్రిటిష్ పాలకులు అమలుచేశారు.

సత్యశోధక్ సమాజ్ కార్మిక సంక్షేమం

జ్యోతిరావు పూలే 1873లో సత్యశోధక్ సమాజ్ ను స్థాపించి 'దేశభంథు' వారపత్రికలో రైతులు కార్మికుల హక్కులు సమస్యలు సంక్షేమం పట్ల పురోహితులు చేసే దోపిడీ మీద ప్రచారం చేశాడు .కార్మికుల పని గంటలు తగ్గించడం కోసం పోరాటాలు చేశాడు. 16 గంటల పనిగంటలకు వ్యతిరేకంగా ఉద్యమించాడు. రోజుకు 12గంటల పని విధానాన్ని సాధించాడు. కార్మికుల హక్కుల భద్రత కొరకు పోరాటం చేశాడు.

పెత్తందార్లు దోపిడీ వ్యతిరేకం పూలే'

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయదారుల మీద వడ్డీ వ్యాపారుల పెత్తందార్ల దౌర్జన్యం అణిచివేతకు వ్యతిరేకంగా పూలే కృషి చేశాడు. శ్రమ దోపిడీని వ్యతిరేకించాడు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశాడు.

స్త్రీ 'పురుష లింగ సమానతబి పూలే

స్త్రీ 'పురుషులతో పాటు సమాన విధ్య వేతనాలు ఉపాధి అవకాశాలు పొందాలని స్త్రీ పురుష 'వివక్షతకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే పోరాడారు. కుటుంబ వ్యవస్థ రక్షణమీద సమాజ మనుగడ ఆధారపడి వుందని సంసార రథానికి స్త్రీ పురుషులు రథ చక్రాల వంటి వారని జ్యోతిరావు పూలే తన రచనలో తమ ఉపన్యాసాలలో ప్రముఖంగా ప్రస్తావించాడు. మహిళా సాధికారత సాధనకు మహిళా విద్య మహిళాభివృదికి పూలే చేసిన కృషి ప్రశంసనీయం.

కులనిర్మూలన బినవ సమాజం

"గులాంగిరీ ""సేద్యంగానిఛర్మ కోల" గ్రంధాలు రచించి దుర్మార్గమైన కుల వ్యవస్థ సమూలంగా నిర్మూలన

కావాలని మనుషులు' బ్రహ్మ ణులు చుట్టిన దాస్యపు సంకెళ్ళ నుండి విముక్తి కావాలని జ్యోతిరావు పూలే పిలుపు నిచ్చాడు."దీన బందు" పత్రికలో దేశమనే దేహానికి శూద్రులు ప్రాణం రక్తనాళాల లాంటి వారని జ్యోతి రావు పూలే అభిప్రాయ పడ్డాడు.

ఆధునిక యుగ పురుషుడు పూలేలి

నవ సమాజ పునర్నిర్మాణం కోసం మొట్ట మొదట దారులు వేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే ఆధునిక యుగ పురుషుడు గా చరిత్రలోనిలవడంగమనార్హం..

లివిప్లవ కెరటంబి పూలేలి

సాంఘిక దురాచారాల నిర్మూలనకు నడుం బిగించిన విప్లవ కెరటం జ్యోతిరావు పూలే. సమాజానికి దిశా నిర్దేశం చేస్తూ జాతిని జాగృతి పరిచి తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల్లోఅగ్రగణ్యులు జ్యోతిరావు పూలే.

డాక్టర్ ఆంబెద్కర్ బి పూలే

సామాజిక ప్రజాస్వామ్య భారత దేశానికి సామాజిక న్యాయ కల్పనకు మహత్తర సందేశం అందించిన మహాత్మా జ్యోతిరావు పూలే తమ గురువని భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్' బాబా సాహెబ్' అంబేద్కర్ ప్రకటించడం గమనార్హం.

మహాత్మ బిరుదుబి పూలే

దక్షిణాఫ్రికా జాతీయోద్యమ నాయకులు నెల్సన్ మండేలా భారత పర్యటనకు వచ్చిన సందర్భములో పూలే రచించిన" గులాం గిరి" గ్రంధాన్ని కానుకగా సమర్పించాలనినిర్ణయించడం

సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజల మహిళల అభ్యున్నతికి పూలే చేసిన కృషిని గుర్తించి జ్యోతిరావు పూలే కు " మహాత్మా" బిరుదు ఇచ్చారు. మహారాష్ట్ర లోని పూణే పట్టణములో గోవిందరావు 'చీమన్ బాయి పూలే దంపతులకు ,1827 ఏప్రిల్ 11 వ తేదీ జన్మించి వెనకబడిన వర్గాల విముక్తి కోసం శ్రమించి సమాజ సేవలో తరించిన పూలే దీర్ఘకాలిక జబ్బుతో1890 నవంబర్28న తేదీన మరణించిన మహనీయుడు సదా స్మరణీయుడు..

జ్యోతిరావు పూలే స్ఫూర్తితో చైతన్యంతో ముందుకు సాగుదాం.

పూలే ఆశించిన సమాజం కోసం వారు చేసిన ఉద్యమాలను స్ఫూర్తిగా తీసుకొని వెనుకబడిన బహుజనుల సమాజ సమగ్ర వికాసానికి " సామాజిక న్యాయం" కోసం ప్రభుత్వాలు పౌర సమాజం సామాజిక సమానత్వ సాధనకు

ఉద్యమించాలి. మహాత్మా జ్యోతిరావు పూలే చూపిన బాటలో నడిచి బహుజనుల బతుకుల్లో నూతన వెలుగుల సాధనకు సమిష్టిగా సాగుదాం .జ్యోతిరావు పూలే అందించిన జ్వాలతో చైతన్యంతో బహుజనులు ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలి. సమున్నత లక్ష్యాలతో సాధికారిత స్వావలంబన స్వయం స్వమృద్ధియే ధ్యేయంగా పూలే ఆశయాల సాధన సంకల్పంతో సామాజిక సమరసత సౌహార్ధతతో

వివక్షలు లేని కుల' మత రహిత 'సమాజ నిర్మాణం కోసం ప్రయత్నాలు జరగాలి.అదే జ్యోతిరావు పూలే కు మనం ఇచ్చే నివాళి. సమాజంలో నూతన క్రాంతి కై ఉద్యమించాలి.

నేదునూరి కనకయ్య
అద్యక్షులుతెలంగాణ ఎకనామిక్ ఫోరం
కరీంనగర్ -9440245771

# రోడ్లపై ధాన్యం ఆరబోయవద్దు: సూర్యాపేట జిల్లా ఎస్పీ- నరసింహ

సూర్యాపేట(భారత్ శక్తి జిల్లా ప్రతినిధి)ఏప్రిల్ 10:

రోడ్లపై ధాన్యము ఆరబోయడం వల్ల వాహనదారులు గమనించక రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉన్నదని, రైతులు ధాన్యం రోడ్లపై ఆరబోయడం ప్రమాదకరమని ఎవరు కూడా రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయవద్దని జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో అన్నారు. ధాన్యం ఆరబోయడం వల్ల వాహనదారులు గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు అన్నారు. కావున రైతులు గమనించి సహకరించాలి అన్నారు. రైతులు రోడ్లపై ఆరబోసిన ధాన్యం కప్పను వాహనదారులు గమనించక ప్రమాదాలకు గురౌతు ప్రాణాలు కోల్పోతున్నారు, క్షతగాత్రులు అవుతున్నారు అని ఎస్పి గుర్తు చేశారు.



ధాన్యం అరబోయడం వల్ల ప్రమాదాలు జరిగి ఎవ్వరూ ప్రాణాలు కోల్పోవద్దు అని కోరారు, కావున రైతులు గమనించి రోడ్లపై ధాన్యం. ఆరబోయవద్దు అని విజ్ఞప్తి చేశారు. పోలీసు సూచనలు పాటిస్తూ సహకరించాలి అన్నారు. పోలీసు అధికారులు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి, రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

రాత్రి వేళ పశువులను వదిలి పెట్టవద్దు అని ఎస్పీ కోరారు, వేసవి కాలంలో మేతకోసం పశువులను వదిలిపెట్టడం వల్ల అవి రోడ్లపై వస్తున్నాయి వాహనదారులు గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు అన్నారు.

# 14 ఏళ్ల నిరీక్షణకు తెర.

## ముగ్గురి మృతికి కారణమైన నిందితుడి అరెస్ట్.

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 10 (భారత శక్తి): భార్య ఇద్దరు పిల్లల ఆత్మహత్యకు కారణమై 14 ఏళ్లుగా పోలీసులకు దొరకకుండా పరారీలో ఉన్న నిందితుడిని జిల్లా పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లి గ్రామానికి చెందిన బోయిని ఆంజనేయులుకు 2007లో భాగ్యలక్ష్మితో వివాహమైంది. వీరికి శ్రీనిధి (5), నైపున్య (2) అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 2012లో భాగ్యలక్ష్మి మూడవసారి గర్భం దాల్చగా, మళ్లీ అమ్మాయి పుడుతుందనే నెపంతో భర్త, అత్తమామలు ఆమెను శారీరకంగా, మానసికగా వేధించారు. ఆ వేధింపులు భరించలేక భాగ్యలక్ష్మి తన ఇద్దరు కుమార్తెలతో కలిసి ఆత్మహత్య చేసుకుంది. అప్పట్లో కేసు నమోదు కాగా,




ఆంజనేయులు అప్పటి నుండి పరారీలో ఉన్నాడు. నిందితుడిపై కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయడంతో, జిల్లా టాస్కోర్స్ మరియు ముస్తాబాద్ పోలీసులు ప్రత్యేక బృందంగా ఏర్పడ్డారు. సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడు హైదరాబాద్‌లో ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం అతనికి రిమాండ్ విధించింది. తన కూతురు, మనవరాళ్ల మృతికి కారణమైన వ్యక్తిని పట్టుకోవాలని బాధితురాలి తల్లి ఎల్లవ్వ గత 14 ఏళ్లుగా పోరాడుతున్నారు. ఈ నెల 6వ తేదీన ఆమె ఎస్పీకి ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించిన ఎస్పీ మూడు రోజుల్లోనే నిందితుడిని పట్టుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా ఎల్లవ్వ జిల్లా పోలీసు యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన టాస్కోర్స్ ఇన్‌స్పెక్టర్ నటేష్, ముస్తాబాద్ ఎస్సై గణేష్ మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



* **ఒత్తిడిని జయించేందుకు నిత్య సాధన అవసరం: మంత్రి దామోదర్ రాజనర్సింహ**

హైదరాబాద్, ఏప్రిల్ 10 (భారత శక్తి):యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిడిని సమర్థవంతంగా జయించవచ్చని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ సందర్భంగా శనివారం గచ్చిబౌలి స్టేడియంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నేటి వేగవంతమైన జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడికి, ఇతర అనారోగ్య సమస్యలకు యోగా ఒక సమగ్ర పరిష్కారమని పేర్కొన్నారు. యోగా కేవలం వ్యాయామ పద్ధతి మాత్రమే కాదని, అది ఒక ఆరోగ్యకరమైన జీవన విధానమని స్పష్టం చేశారు. ప్రతిరోజూ యోగా ఆచరించడం వల్ల శరీరానికి దృఢత్వం, మనసుకు ప్రశాంతత లభిస్తాయని, తద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని వివరించారు. ముఖ్యంగా రోగనిరోధక శక్తి పెంపొందడమే కాకుండా, జీవనశైలి సంబంధిత వ్యాధులను నివారించవచ్చన్నారు.

* **విద్యార్థ దశ నుంచే అలవాటు కావాలి**

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగా కీలకమని, ప్రతి ఒక్కరూ దీనిని నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చిన్న వయస్సు నుంచే యోగాను అలవాటు చేయడం అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. యోగా పట్ల అవగాహన పెంపొందించేందుకు జిల్లాలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా చోగ్తూ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. లలితాదేవి, హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ షీబా హయత్, డాక్టర్ పూనం, డిపిఓ అక్రమ్ తదితర అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# దోమల నివారణపై అవగాహన ర్యాలీ

బడంగ్‌పేట్, ఏప్రిల్ 10 (భారత శక్తి) : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బడంగ్‌పేట్ సర్కిల్ 16 పరిధిలోని హుడా కాలనీలో శుక్రవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పెరుగుతున్న దోమల బెడదను అరికట్టడం, సీజనల్ వ్యాధులపై ప్రజలను చైతన్యపరచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది.

**ముఖ్య సూచనలు:**

* డ్రై డే పాటించాలి: వారానికి ఒకరోజు 'డ్రై డే' పాటించి, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లలో నిల్వ ఉన్న నీటిని వెంటనే తొలగించాలి.

*** వ్యాధుల పట్ల అప్రమత్తత:**

* డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
* భాగస్వామ్యం:* దోమల రహిత సమాజం కేవలం అధికారులతోనే సాధ్యం కాదని, ప్రతి పౌరుడు బాధ్యతగా తమ ఇళ్లను శుభ్రం చేసుకోవాలని అధికారులు సూచించారు.
* స్థానిక కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, ఆరోగ్య కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి నిర్వహించిన ఈ ర్యాలీలో 'దోమలను తరిముదాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం', 'పరిశుభ్రతే మహాభాగ్యం' అనే నినాదాలతో కాలనీ వాసులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెల్దండి సమ్మయ్య, ఏఎంహెచ్ఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్‌డబ్ల్యూఎం డీఈఈ అభినయ్ కుమార్, ఏఈ గంగా ప్రసాద్, యూసీడీ పీఓ అశ్విని, ఎంటమాలజీ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి, వైద్య బృందం, ఆశా వర్కర్లు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

MALKAJGIRI POLICE COMMISSIONERATE

మల్కాజ్‌గిరి పోలీస్ కమీషనరేట్

# సైబర్ మాయగాళ్ల గుట్టురట్టు!

* **మల్కాజిగిరి పోలీసుల మెరుపు దాడి.. ఇద్దరు కిలాడీల అరెస్ట్**
* **వారం రోజుల్లో రెండు కీలక కేసుల ఛేదన**
* **బాధితులకు రూ. 41.58 లక్షల నగదు వాపసు**
* **దేశవ్యాప్తంగా విస్తరించిన మోసగాళ్ల నెట్‌వర్క్**

మల్కాజిగిరి, ఏప్రిల్ 10 (భారత శక్తి) : అమాయకుల ఆశలను ఆసరాగా చేసుకుని లక్షలు కొల్లగొడుతున్న సైబర్ నేరగాళ్లపై మల్కాజిగిరి పోలీసులు ఉక్కుపాదం మోపారు. గత వారం రోజులుగా (ఏప్రిల్ 5 నుంచి 10 వరకు) జరిపిన మెరుపు దాడుల్లో ఇద్దరు నిందితులను కటకటాల్లోకి నెట్టారు. ఇన్వెస్ట్‌మెంట్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో సాగించిన ఈ మోసాల్లో నిందితులకు దేశవ్యాప్త లింకులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

* **ట్రేడింగ్ పేరుతో టోకరా.. రూ. 41.56 లక్షలు స్వాహా!**

>> హైదరాబాద్‌కు చెందిన చామల బాలకిషన్ రెడ్డి అనే వ్యక్తి సైబర్ ముఠాలకు బ్యాంక్ ఖాతాలను సరఫరా చేస్తూ అడ్డంగా దొరికిపోయాడు.

>> నేరం ఇలా: 'FISD PRO' అనే నకిలీ ట్రేడింగ్ యాప్ ద్వారా అధిక లాభాలు వస్తాయని బాధితుడిని వాట్సాప్ గ్రూపుల్లో నమ్మించారు.

>> మొదట చిన్నపాటి లాభాలు చూపించి, ఆ తర్వాత ఏకంగా రూ. 41.62 లక్షలు పెట్టుబడి పెట్టించారు.

>> నగదు విత్‌డ్రా చేసుకునే టైమ్‌లో కమిషన్ కట్టాలని వేధించడంతో బాధితుడు మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించాడు.

>> నిందితుడి బ్యాంక్ ఖాతాను పరిశీలించగా.. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో నమోదైన 21 సైబర్ కేసులతో ఇతనికి సంబంధం ఉన్నట్లు తేలింది.

* **సాఫ్ట్‌వేర్ కొలువు ఆశ చూపి.. రూ. 4.75 లక్షలు వసూలు**

>> మరో కేసులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి లక్షలు వసూలు చేసిన ఆరుగొండ సాయి కిరణ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

>> పూణేలోని కంపెనీలో నెలకు రూ. 1.65 లక్షల జీతంతో ఉద్యోగం ఇప్పిస్తానని బాధితుడి కొడుకును నమ్మించి, విడతల వారీగా రూ. 4.75 లక్షలు నొక్కేశాడు.

>> నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చి నమ్మించిన నిందితుడు, చివరకు ఫోన్ ఎత్తకుండా తప్పించుకు తిరుగుతుండగా పోలీసులు పట్టుకున్నారు.

**బాధితులకు తీపి కబురు..**

>> సైబర్ క్రైమ్ పోలీసులు బాధితులకు ఊరటనిస్తూ కోర్టు ద్వారా రూ. 41,58,677/ నగదును రికవరీ చేసి వాపసు ఇప్పించారు.

* **పోలీసుల హెచ్చరిక:**

>> వాట్సాప్, సోషల్ మీడియాలో వచ్చే లింకులను అస్సలు నమ్మొద్దు.

>> ఆన్‌లైన్ జాబ్స్, ట్రేడింగ్ యాప్స్ విషయంలో తస్మాత్ జాగ్రత్త.

>> మోసపోతే వెంటనే 1930 కి కాల్ చేయండి లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయండి. మల్కాజిగిరి సైబర్ క్రైమ్ పోలీస్

# దోమల వేట.. రోగాల కోట!




* **యూసఫ్‌గూడలో మున్సిపల్ సిబ్బంది, ఎమ్మెల్యే సందడి**
* **'ఫ్రైడే - డ్రై డే' పేరుతో అవగాహన ర్యాలీ***
* **నిల్వ నీరు ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక***

హైదరాబాద్ ఏప్రిల్ 10 (భారత శక్తి): "వ్యాధులు వచ్చాక ఆస్పత్రుల చుట్టూ తిరగడం కంటే.. రాకముందే జాగ్రత్త పడటం మిన్న" అని జుబ్లీహిల్స్ ఎమ్మెల్యే అన్నారు. శుక్రవారం యూసఫ్‌గూడ సర్కిల్ 38 పరిధిలో నిర్వహించిన 'ఫ్రైడే డ్రై డే' ఐఈసీ (IEC) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డీసీ, ఏఎంహెచ్ఓ ఇతర సిబ్బందితో కలిసి కాలనీల్లో కలియతిరుగుతూ ప్రజలను చైతన్యపరిచారు.

* **రోడ్లపైకి అధికారులు.. ఇంటింటికీ తనిఖీ**

సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా విజృంభించక ముందే అప్రమత్తం కావాలని ఎమ్మెల్యే సూచించారు. ర్యాలీలో భాగంగా అధికారులు ప్రతి గల్లీలో తిరుగుతూ నివాసితులతో మాట్లాడారు. ఎయిర్ కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఇంట్లో వాడే నీటి నిల్వ పాత్రలపై మూతలు ఉంచాలని సూచించారు.

* **లైవ్ డెమోతో కళ్లు తెరిపించారు..**

కేవలం మాటలతోనే కాకుండా, దోమల లార్వా (గుడ్లు) ఎలా వృద్ధి చెందుతుందో అధికారులు ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపారు.

* కరపత్రాల పంపిణీ: వ్యాధుల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలతో కూడిన పాంప్లెట్లను ప్రజలకు పంపిణీ చేశారు.
* హెచ్చరిక: పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచే వారిపై, నీటి నిల్వలను పట్టించుకోని యజమానులపై జరిమానాలు విధిస్తామని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.

* **పారిశుద్ధ్యమే ప్రాణాధారం**

మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు ఫాగింగ్, యాంటీ లార్వా ఆపరేషన్లు చేపడుతున్నారని, అయితే ప్రజల సహకారం లేనిదే దోమల నిర్మూలన సాధ్యం కాదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, పరిసరాలను పొడిగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, హెల్త్ ఇన్స్‌పెక్టర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పూలే జయంతి వేడుకల

# రాష్ట్ర కన్వీనర్‌గా బొల్లం లింగమూర్తి

* **ప్రభుత్వ అధికారిక ఉత్సవ కమిటీలో కరీంనగర్ నేతకు చోటు**

హైదరాబాద్/కరీంనగర్, ఏప్రిల్ 10 (భారత శక్తి) : మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 11న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అధికారిక ఉత్సవాల కమిటీ కన్వీనర్‌గా కరీంనగర్‌కు చెందిన తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

* **మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు**

తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉత్సవ కమిటీ చైర్మన్ వి.హనుమంతరావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ కు లింగమూర్తి కృతజ్ఞతలు తెలిపారు. బీసీల సమస్యల పరిష్కారం కోసం సాగిస్తున్న పోరాటాలకు గుర్తింపుగానే ఈ పదవి దక్కినట్లు



ఆయన పేర్కొన్నారు.జయంతి వేడుకలను విజయవంతం చేయాలి. ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ..

* రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పూలే జయంతి ఉత్సవాల్లో ప్రజలు, బీసీ సంఘాల నేతలు పెద్ద ఎత్తున పాల్గొనాలి.
* మహాత్మా పూలే ఆశయాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలి.
* ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సజావుగా సాగేలా కృషి చేస్తామని ఆయన వెల్లడించారు.

## ధనిక రాష్ట్రాన్ని అప్పగిస్తే..

# రూ.8 లక్షల కోట్ల అప్పు ఎందుకు?: జూపల్లి

హైదరాబాద్ ఏప్రిల్ 10 (భారత శక్తి): గత ప్రభుత్వ నాయకులకు సరైన ఆలోచన, అవగాహన లేక రాష్ట్రానికి తీవ్ర నష్టం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. నీళ్లు లేని చోట మాత్రం పదేళ్లలో అనేక ప్రాజెక్టులు కట్టారని విమర్శించారు. బీఆర్‌ఎస్ పార్టీకి ధనిక రాష్ట్రం అప్పగిస్తే, రూ.8 లక్షల కోట్లు ఎందుకు అప్పు చేశారని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు కాలువలకు ఇంకా అనుమతే రాలేదన్న జూపల్లి.. పాలమూరు ప్రాజెక్టుపై రాజకీయాలు చేస్తోంది మీరా? మేమా? అని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టును 80శాతం పూర్తి చేశామని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.




## లొంగిపోయిన 42 మంది మావోయిస్టులు..

# కీలక వ్యాఖ్యలు చేసిన తెలంగాణ డీజీపీ

* **లొంగిపోయిన వారిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ స్థాయి నేత కేశాలు**
* **ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయారన్న డీజీపీ**
* **తెలంగాణలో నలుగురు మావోయిస్టులు మాత్రమే మిగిలిపోయారని వెల్లడి**
* **వారు కూడా లొంగిపోవాలని పిలుపు**

హైదరాబాద్ ఏప్రిల్ 10 (భారత శక్తి): తెలంగాణలో మావోయిస్టుల కార్యకలాపాలు క్రమంగా తగ్గుముఖం పడుతుండగా, తాజాగా భారీ సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో మొత్తం 42 మంది మావోయిస్టులు తమ ఆయుధాలను వదిలి ఈరోజు జనజీవన స్రవంతిలోకి చేరారు. లొంగిపోయిన వారిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ స్థాయి కలిగిన కేశాలు వంటి కీలక నేతలు ఉండటం విశేషం. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, గత ఏడాదిన్నర కాలంలోనే మొత్తం 763 మంది మావోయిస్టులు హింసా మార్గాన్ని వీడి ప్రభుత్వానికి లొంగిపోయారని వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల కూంబింగ్ కార్యకలాపాలు ముమ్మరం కావడంతో, తమ రక్షణ కోసం మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. లొంగిపోయిన వారిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వారేనని, తెలంగాణకు చెందిన వారు కేవలం ఒక్కరే ఉన్నారని డీజీపీ స్పష్టం చేశారు. ఒకప్పుడు సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీల్లో తెలంగాణ వాసుల ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండేదని, కానీ ప్రస్తుతం ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని ఆయన వివరించారు. సెంట్రల్ కమిటీలో 11 మంది నుంచి ఇద్దరు, స్టేట్ కమిటీలో



24 మంది నుంచి కేవలం ఇద్దరు మాత్రమే మిగిలారని, వారు కూడా త్వరలోనే లొంగిపోవాలని ఆయన పిలుపునిచ్చారు. లొంగిపోయిన 42 మందికి పునరావాస ప్యాకేజీ కింద రూ. 1.93 కోట్ల నగదును అందజేయడంతో పాటు, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వారికి ప్రత్యేక ఆరోగ్య కార్డులను కూడా జారీ చేయనున్నట్లు డీజీపీ వెల్లడించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ పునరావాస అవకాశాలను అందిపుచ్చుకుని, అడవి బాట పట్టిన వారంతా తిరిగి రావాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Published & Printed at Sri Muktheswara Publications, D.No. 4-2-252, Subhash Nagar, Hanmakonda, Warangal – 506001, Telangana. Fax: 040-24054446 ,Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, APTEL/2013/50560,Editor: Kesaram Penta Reddy